




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 18 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 338 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## అందరినీ ఆకర్షించేలా టూరిజం పాలసీ: జూపల్లి



# బీసీ బిల్లులకు జై!

వెనకబడిన వర్గాల కోటా 29 నుంచి 42 శాతానికి

సర్పంచ్ నుంచి మేయర్ దాకా.. విద్య, ఉద్యోగాల్లోనూ

రెండు బీసీ బిల్లులకు శాసనసభ ఆమోదం

నేడు మండలికి.. ఆమోదం తర్వాత గవర్నర్‌కు

ఆయన పరిశీలించి రాష్ట్రపతికి పంపిస్తారు

పార్లమెంటులో 2/3 మెజారిటీతో ఆమోదం తప్పనిసరి

రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెడితేనే చట్టబద్ధత

రిజర్వేషన్ల తేనెతుట్టెను కేంద్రం కదుపుతుందా!?

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**

స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. దాంతో, మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపనుంది. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపనున్నారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు–2025', 'తెలంగాణ బీసీ (స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) బిల్లు–2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని




## బీసీ బిల్లుపై ఏడాదిగా కసరత్తు

### అఖిలపక్షంతో వెళ్లి ప్రధానిని కలుస్తాం

### పార్లమెంటులోనూ బిల్లు పెట్టాలి: భట్టి

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**

: బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు తీసుకురావడానికి ఏడాది నుంచి కసరత్తు చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అసెంబ్లీలో బిల్లుపై చర్చ అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామన్న రాహుల్‌గాంధీ హామీని నెరవేర్చామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 50 రోజుల్లోనే శాస్త్రీయంగా కులగణన సర్వే చేపట్టామని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలు కులగణన చేయాల్సి వస్తే.. రాష్ట్రంలో చేసిన సర్వేను మోడల్‌గా తీసుకునేంత శాస్త్రీయంగా చేయించామన్నారు. అఖిలపక్ష నాయకులతో కలిసి ఢిల్లీకి వెళ్లి మోదీని కలుస్తామని, పార్లమెంట్‌లోనూ బిల్లు పెట్టాలని కోరుతామన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమిళనాడును స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని



## రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ పద్ధతి

ఈ విధానంతో 10–15 నిమిషాల్లోనే పూర్తి కానున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ

ఏప్రిల్‌లో కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్ట్ షురూ

నిషేధిత జాబితాలోని గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**

: ప్రజలకు పారదర్శక, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను సమర్థవంతంగా అందించేందుకుగాను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్‌తోపాటు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురాబోతున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు కనీసం 45 నిమిషాల నుంచి గంటకుపైగా సమయం పడుతోందని, స్లాట్ బుకింగ్ విధానం ద్వారా 10–15 నిమిషాల్లోనే రిజ్రిరేస్టషన్ ప్రక్రియ

## మావోయిస్టులకు గట్టి దెబ్బ



**రాయ్‌పూర్, మార్చి 17:**

కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టడం మావోయిస్టులకు వరుస ఎదుర దెబ్బలు తగులుతోన్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. సోమవారం 19 మంది మావోయిస్టులు లొంగిపోయిన్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. వీరిపై 29 లక్షల రివార్డు ఉందని తెలిపారు. సౌత్ బస్తర్ డివిజన్‌తోపాటు పామెడ్ ఏరియా కమిటీకి చెందిన 10 మంది మావోయిస్టులు లొంగిపోయిన వారిలో ఉన్నారని వివరించారు. అయితే వీరంతా మూడు దశబ్దాలుగా మావోయిస్ట్ కార్యకలపాల్లో చురుగ్గా పాల్గొన్నారని పోలీసులు చెప్పారు.

2026, మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొంది. అందులోభాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో మావోయిస్టులు లేకుండా పోయారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లో విస్తరించిన

## కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు!

ఏప్రిల్‌లో బాధ్యతల స్వీకారం



## కల్యాణ లక్ష్మి పథకం పేరు మారుస్తాం

మంత్రి పొన్నం ప్రభాకర్.

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు మంత్రి పొన్నం ప్రభాకర్. కళ్యాణ లక్ష్మి పేరు మార్చి కళ్యాణ మస్తు గా మార్చాలని అనుకున్నాం.. అది భవిష్యత్ లో అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ శాసన సభ సమావేశాలు మూడో రోజైన



## ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు..

భారత్–న్యూజిలాండ్ సంయుక్త ప్రకటన



# బీసీ బిల్లులకు జై!

రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్–9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

%ప్రత్యేక కమిషన్.. అధ్యయనం అందుకే

అసాధారణ పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే.. అందుకు కారణాలు, అవసరమైన గణాంక సమాచారం ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 (4) ప్రకారం ప్రత్యేక పరిస్థితుల్లో రిజర్వేషన్లు చేయడం ద్వారా నియామకాలు లేదా పోస్టుల్లో 50్న మించవచ్చని తీర్పు ఇచ్చింది. అలాగే, రిజర్వేషన్లను పెంచాలని భావిస్తున్న ఆయా వర్గాలు తమకు తగిన ప్రాతిని?ధ్యం లేదనే వివరాలను సమగ్ర గణాంకాలతో వివరించాలని నిర్దేశించింది. అప్పుడే రిజర్వేషన్ల పెంపునకు పార్లమెంటులో ఆమోదం లభిస్తుంది. అందుకే.. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రత్యేకంగా (డెడికేటెడ్ కమిషన్) ఏర్పాటు చేసింది. నిజానికి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో 2024 నవంబరులో డెడికేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే, విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బాధ్యతను కూడా ఈ ఏడాది ఫిబ్రవరి 27న ఆయన నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్‌కే అప్పగించింది. ఈ కమిషన్ రిజర్వేషన్లను పెంచడానికి కారణాలను అధ్యయనం చేసిందని బిల్లులో పేర్కొంది. అంతకు ముందు రాష్ట్రంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేను కమిషన్ సేకరించి క్రోడీకరించిందని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధ్యయనం చేసి రిజర్వేషన్లు పెంచాలని సూచిస్తూ ఈ ఏడాది మార్చిలో నివేదిక ఇచ్చిందని పేర్కొంది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు సామాజికంగా, ఆర్థికంగా, విద్య పరంగా ఇంకా వెనకబాటుతనంలోనే కొనసాగుతున్నాయని స్పష్టం చేసిందని పేర్కొంది. అయితే, రిజర్వేషన్ల తేనెతుట్టెను కేంద్ర ప్రభుత్వం కదుపుతుందా!? బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ఒప్పుకుంటుందా!? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!!

జాతీయ పార్టీల నేతలను కలుద్దాం! కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేల భేటీలో నిర్ణయం

స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు జాతీయ పార్టీల మద్దతు కూడగట్టాలని కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేల సమావేశంలో నిర్ణయించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని మంత్రి పొన్నం చాంబర్‌లో ఎమ్మెల్యే భేటీ జరిగింది. ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, ప్రకాశ్‌గౌడ్, ఈర్లపల్లి శంకర్, మక్కాన్‌సింగ్ ఠాకూర్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ బిల్లులపై జాతీయ పార్టీల ఆమోదం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులతో కలిసి కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

అసెంబ్లీకి చేరిన ఎస్సీ వర్గీకరణ

బిల్లును సభలో ప్రవేశపెట్టిన మంత్రి దామోదర నేడు చర్చ.. ఆమోదించే అవకాశం

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం శుభం కార్డు వేయనుంది. రిటైర్డ్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అఖ్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు 'తెలంగాణ షెడ్యూల్డు కులాలు (రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ) బిల్లు–2025'ను మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై మంగళవారం చర్చించి.. ఆమోదం తెలపనున్నారు. బిల్లును సభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా వర్గీకరణ ఆవశ్యకతను అందులో పేర్కొంది. ఇందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు సహా పలు అంశాలను తెలిపింది. వర్గీకరణ విషయంలో రాష్ట్రాలే నిర్ణయాలు తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం నుంచి ఇప్పటి వరకూ తీసుకున్న నిర్ణయాలు, చర్యలను తెలిపింది. వర్గీకరణపై అధ్యయనానికి రిటైర్డ్ జస్టిస్ నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేశామని, 59 షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన అక్షరాస్యత, ఉపాధి, ప్రవేశాలు, నియామకాలు, ఆర్థిక సహాయం, రాజకీయ ప్రాతిని?ధ్యానికి సంబంధించిన వివరాలను కమిషన్ సేకరించిందని, క్షేత్ర స్థాయిలోనూ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని వివరించింది. సదరు కమిషన్ రాష్ట్రంలోని ఎస్సీలను 3 గ్రూపులుగా విభజించిందని, గ్రూప్–1లో 15బీ గ్రూప్–2లో 18బీ గ్రూప్–3లో 26 కులాలను చేర్చినట్లు తెలిపింది. మూడు గ్రూపుల్లోని 59 కులాలకు 15 శాతం రిజర్వేషన్‌ను కేటాయించిందని పేర్కొంది. గ్రూపు–1లో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన, పట్టించుకోని కులాలను చేర్చి వీరికి 1 శాతం, గ్రూపు–2లో మధ్యస్థంగా లబ్ధి పొందిన కులాలను చేర్చి 9 శాతం, గ్రూపు–3లో మెరుగైన ప్రయోజనం పొందిన కులాలను చేర్చి వీరికి 5 శాతం రిజర్వేషన్లను సిఫారసు చేసినట్లు తెలిపింది. దీనిపై జాతీయ ఎస్సీ కమిషన్‌ను కూడా సంప్రదించామని తెలిపింది. రిజర్వేషన్ ఫలాలు అందరికీ సమానంగా అందాలనే దృక్పథంతో వర్గీకరణ చేశామని, ఈ విషయంలో రాజ్యాంగంలోని షెడ్యూల్ 1950లో జోక్యం చేసుకోకుండా వర్గీకరణ చట్టం తీసుకు రావాలని నిర్ణయించామని బిల్లులో పేర్కొంది. దీనిని రాజ్యాంగంలోని 200వ ఆర్టికల్ కింద గవర్నర్ ఆమోదం కోసం పంపనున్నట్టు తెలిపింది.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు..

న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్–న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ (%జష్రతీఱర్‌శీజూష్ట్రవతీ ాబఞశీఅ%) తో భేటీ అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా సహించేది లేదన్నారు. 2019లో క్రైస్ట్ చర్చి నగరంపై దాడి అయినా, 2008లో ముంబైపై ఉగ్రవాద దాడులైనా ఒకరటేనన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదులపై పోరాటంలో పరస్పరం సహకరించుకోవాలని తమ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్‌లో కొన్ని శక్తులు భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాన్ని ఆ దేశ ప్రధాని దృష్టికి తెచ్చామని చెప్పారు. అక్రమ కార్యకలాపాలపై న్యూజిలాండ్ ప్రభుత్వం చర్చలు తీసుకుంటుందని తాము విశ్వసిస్తున్నమని అన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు, కలిసి పనిచేయడానికి ఉద్దేశించిన ఐపీఓఐలో చేరేందుకు న్యూజిలాండ్‌ను స్వాగతిస్తున్నామన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సెక్యూరిటీ రంగంలో పరస్పర సహకారం ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు రెండు దేశాలు నిర్ణయించినట్టు చెప్పారు.

న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్‌ఆర్‌ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ పద్ధతి

పూర్తవుతుందన్నారు. ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని తెలిపారు. ఆన్‌లైన్‌లోనే స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికే కార్యాలయానికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సోమవారం సచివాలయంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో స్టాంపులు, రిజ్రిరేస్టషన్ల శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్ఏ కార్యదర్శి మంధా మకరంద్, ఐటీ కార్యదర్శి బావేష్, ఆరు జోన్ల డీఐజీలు, ఉమ్మడి జిల్లాల జిల్లా రిజిస్ట్రార్లు పాల్గొన్నారు. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం నిరీక్షించాల్సిన అవసరంలేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునికీకరిస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), చాట్ బోట్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని అధికారులకు సూచించారు. ఇక నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ సబ్ రిజిస్ట్రార్లు రిజ్రిరేస్టషన్ చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను తెచ్చి నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచి రెవెన్యూశాఖకు అనుసంధానం చేయాలని సూచించారు. నిషేధిత జాబితాలోని గజం స్థలాన్ని రిజ్రిరేస్టషన్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత జాబితాలోని గజం భూమిని రిజ్రిరేస్టషన్ చేసిన క్షణంలోనే తన కార్యాలయంతోపాటు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయంలో ప్రదర్శితమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

లక్షలాది కుటుంబాలకు మేలు చేసే ఎల్ ఆర్‌ఎస్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. జిల్లా రిజిస్ట్రార్లు ప్రతి రోజు దీనిపై సమీక్షించాలని, ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై ఏమైనా సందేహాలుంటే సబ్ రిజిస్ట్రార్లు ఉన్నతాధికారులతో మాట్లాడి వాటిని నివృత్తి చేసుకొని సమస్యను పరిష్కరించాలే తప్ప దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకూడదన్నారు. జిల్లా సబ్ రిజిస్ట్రార్లు కార్యాలయాలకే పరిమితంకాకుండా ప్రతివారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సందర్శించాలని ఆదేశించారు.

# విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులకు లబ్ధి

## మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**
విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పథకానికి గత బకాయిలతో కలిసి రూ. 167 కోట్లు చెల్లించామని మంత్రి సీతక్క చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 210 మంది ఎస్సీలు, 100 మంది ఎస్టీలు, 300 మంది బీసీ, 500 మంది మైనార్టీ విద్యార్థులు ఎంపిక అయ్యారని వెల్లడించారు. విదేశీ విద్యా పథకం కింద మొత్తం 1,110 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇవాళ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన సీతక్క.. విదేశీ విద్యా పథకాన్ని రాజకీయం చేయాలనేది బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ తపన అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ బకాయిలు రూ. 4332 కోట్లు ఉన్నాయన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 212 శాతం పెంచామన్నారు. విద్యార్థుల దేశ మానవ వనరులు అని అందుకే మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. కలుషిత ఆహారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐఏఎస్ ఆఫీసర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్స్ బస చేస్తున్నారని చెప్పారు. మంచి విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తున్నామని ఇందుకోసం నాలుగు నెలల కాలంలోనే రూ.499 కోట్లకుపైగా ఖర్చు చేశామన్నారు.

ఆ విషయం తొక్కిపెట్టారు%శొ% రాజకీయం చేయొద్దు!

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిపోయిందని బీఆర్ఎస్ సభ్యుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 83 మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఫుడ్ పాయిజనింగ్ , పాము కాట్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టి తీసుకొచ్చారు. దుబ్బాక నియోకవర్గంలోని బీసీ హాస్టల్‌లో ఆరో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. రెండు రోజుల నుంచి ఆ విద్యార్థి కోమాలోనే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ వార్త ఎక్కడా బయటకు రాకుండా ప్రభుత్వం తొక్కిపెట్టిందని ప్రభాకర్ రెడ్డి సభలో ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు.

ఆ విషయంపై రాజకీయం చేయొద్దు.. మంత్రి సీతక్క
విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని.. అది ప్రభుత్వానికి ఆపాదించొద్దని మండిపడ్డారు. ఆత్యహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి నీలోఫర్ ఆసుపత్రి లో వైద్యులు చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మొత్తం 114 మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని.. ఆ విషయంలో బీఆర్ఎస్ పెద్దలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. విద్యార్థి ఆత్మహత్యకు తొక్కి పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి లేనే లేదని అన్నారు. దుబ్బాక హాస్టల్ విద్యార్థి ఘటనలో నివేదికను తెప్పించుకుని సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.



# అందరినీ ఆకర్షించేలా టూరిజం పాలసీ: జూపల్లి

రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆదాయం పెంచుకోవడంతో పాటు పర్యాటక రంగంలో యువతకు భారీగా ఉపాధి కల్పించే నిర్ణయాలు తీసుకోనున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడానికి వీలుగా టూరిజం పాలసీని తీసుకురానున్నామని, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ద్వారా పోచారం అభయారణ్యంలో ఏకో టూరిజం అభివృద్ధి చేయనున్నామని ఆయన తెలిపారు.

పసుపు బోర్డు రాకముందు క్వింటాలు పసుపు రూ.16 వేలకు అమ్ముడుపోగా.. బోర్డు పెట్టాక అది రూ.8 వేలకు పడిపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సభలో జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలని కోరారు. మెదక్ జిల్లా గుమ్మడిదల అటవీ ప్రాంతంలోని ప్యారానగర్ లో 100 ఎకరాల్లో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డును కడుతోందని, దీన్ని నిలిపివేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. 2027లో గోదావరి పుష్కరాలు జరుగనున్నాయని, దీనికోసం పనులు ముమ్మరం చేయాలని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీ బిల్లుపై ఏడాదిగా కసరత్తు

మంత్రి పొన్నం పేర్కొన్నారు. అప్పట్లో తమిళనాడు సీఎం జయలలిత ఢిల్లీలో చచ్చైనా... చస్తవా అనే ధోరణితో వ్యవహరించి రిజర్వేషన్లు సాధించారని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దేశానికి దిక్సూచిగా తెలంగాణ నిలవబోతుందన్నారు. కలిసికట్టుగా ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్లను సాధించుకుని వద్దామని ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి అన్నారు. ఇది బీజేపీకి పరీక్ష అని, అది వ్యాపారుల వైపా? బీసీల వైపా? అనేది తేలిపోతుందన్నారు.

# మావోయిస్టులకు గట్టి దెబ్బ

దండకారణ్యంలో మాత్రం వారి ప్రాబల్యం బలంగా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసులు, భద్రత సిబ్బంది సంయుక్తంగా మావోయిస్టుల కోసం కూబింగ్ నిర్వహిస్తున్నారు.

దీంతో భద్రతా దళాలు తారస పడిన వేళ.. వారిపై కాల్పులకు మావోయిస్టులు తెగ బడుతున్నారు. దాంతో భారీగా ఎన్ కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో భారీగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఇంకోవైపు వందలాది మంది మావోయిస్టులు సైతం పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. అంతేకాదు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సైతం లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. వారి పునరావాసానికి కావాల్సిన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతోందని ఆయన వివరించిన విషయం విదితమే.

## కల్యాణ లక్ష్మి పథకం పేరు

# మారుస్తాం

నేడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం ఇస్తూ, ప్రభుత్వం మహిళలకు గత 10 సంవత్సరాల కంటే మెరుగైన పథకాలు తీసుకొస్తుందని తెలిపారు.

బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కళ్యాణలక్ష్మి , షాది ముబారక్ ల పేరు మార్చలేదన్నారు. గత ప్రభుత్వం రెండు, మూడు సంవత్సరాలుగా పెట్టిన కళ్యాణ లక్ష్మి బకాయిలు తాము విడుదల చేశామని పొన్నం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నిధులకు కళ్యాణ లక్ష్మి నిధులకు సంబంధించి ఎక్కడ ఇబ్బంది లేదు అని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివాహాలు చేసుకునే వారికి ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు.

పెళ్లై పిల్లలు పుట్టాకే ఇచ్చారు%శొ
%గతంలో పెళ్లై పిల్లలు పుట్టిన తరువాత చెక్కులు తీసుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు బకాయిలు లేకుండా చూసుకుంటున్నం.. వెంటనే చెల్లిస్తున్నామని పొన్నం తెలిపారు. కళ్యాణ లక్ష్మి పెండింగ్ బకాయిలపై ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. బాల్య వివాహాలు నివారించాలని మేము కూడా ముందుకు పోతున్నాం కళ్యాణ లక్ష్మి బరా బర్ కొనసాగిస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు!

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావును నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. 1989 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతికుమారి 2021 జనవరి నుంచి సీఎసగా వ్యవహరిస్తున్నారు. ఆమె పదవీ కాలం వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే తదుపరి సీఎసగా రామకృష్ణారావు పేరును ప్రభుత్వం ఖరారు చేసినట్లు సమాచారం.

1991 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనుంది

# మంత్రివర్గంలోకి ఎమ్మెల్సీలను తీసుకోరనుకుంటున్నా: సురేఖ

**హైదరాబాద్, మార్చి 17 (అక్షరం న్యూస్):**
మంత్రివర్గంలోకి శాసనమండలి సభ్యులను తీసుకోరనే తాను భావిస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. శాసనమండలిలో సీనియర్లు చాలా మంది ఉంటారని, ఒకరికి ఇస్తే పోటీ పెరుగుతుందని చెప్పారు. అయితే అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా తాము స్వాగతిస్తామన్నారు. అయినా మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో ఉంటుందని అనుకోవట్లేదని వ్యాఖ్యానించారు. సోమవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్ చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పుపై బీజేపీ నేతలు వివాదం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆయన పేరును కేంద్ర సంస్థలకు పెట్టుకుంటే తమకే అభ్యంతరం లేదన్నారు.



# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జీవోకు చట్టబద్ధత కల్పించాలి..

## తర్వాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి.... డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరవ రోజు రిలే నిరసన దీక్షలు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 17 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జీవోకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని ఆరవ రోజు రిలే నిరసన దీక్షలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోటా కోటి మాదిగ మండల ఇన్చార్జి కరిశ రమేష్ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్ నందు టిఆర్ఎస్ నాయకులు ఆదురు ప్రేమ్ కుమార్ మాజీ వార్డు మెంబర్ మోదుగు లక్ష్మయ్య

టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పమ్మి అర్జున్ రావు ఈ దీక్షలను ప్రారంభించారు.

ఈ దీక్షలకు సంఘీభావంగా టిడిపి మండల కమిటీ తరఫున మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కిలారపు సురేంద్ర, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు టిడిపి ప్రభుత్వం గతంలోని నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరిపి మాదిగ ఉపకులాలకు న్యాయం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు మన్నేపల్లి ప్రదీప్ రైతు సంఘాలరాష్ట్ర నాయకులు వెంకటేష్ రావు సీనియర్ నాయకులు చలపతిరావు కాంతారావు మురళి పాల్గొన్నారు.

ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వరావు మాదిగ ప్రధాన కార్యదర్శి మాగంటి బాబు విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు కారుమంచి వెంకన్న మండల ఉపాధ్యక్షులు మోదుగు రమేష్ జిల్లా సీనియర్ నాయకులు తేళ్లూరి పుల్లారావు ఇండ్ల వెంకట్



వైరా శాంతినగర్ ఎస్సీ కాలనీ 14వ వార్డుకు చెందిన జై భీమ్ వారియర్స్ సభ్యులు పమ్మి దాసు కుక్కల నాగభూషణం చాట్ల దానియేలు పింగళి చలపతిరావు ఆర్ఎంపి పమ్మి సైదులు కాకాటి నరసింహారావు దేవరపల్లి కాంతారావు నల్లగట్ల సాయి కరిశ వాసు మోదుగు సురేష్ కాకాటి వినోద్ పిడియాల నరేష్ మోదుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్య గేట్ వద్ద ఫ్లై వోవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి..

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఓరిగిందేమి లేదు.. నగరంలో ప్రధాన సమస్యలపై 29న నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి... విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)**





రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఓరిగిందేమి లేదని, 15 నెలల అధికారంలో పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఖమ్మం నగరంలో పలు ప్రధానమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గాంధీచౌక్, కమాన్బజార్ వీధులకు అనుసంధానంగా ఉన్న రైల్వే మొండిగేటును పూర్తిగా మూసివేశారని, ప్రభుత్వానికి మొండి గేటుపై ముందస్తు ఆలోచన లేదని ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి జిల్లా కేంద్రానికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తక్షణం మిని ఫ్లైవోర్ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా పేదలకు రేషన్కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్మార్టు రేషన్కార్డులు ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. ఖమ్మంలో అంతర్గత రహదారులు నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు పెంపు వంటి అనేక సమస్యలపై ఈనెల 29న ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఖమ్మంలో రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. డిపో రోడ్డు, ఎన్ ఎస్ టి రోడ్డు, పీఎస్ఆర్ రోడ్డు తో పాటు నగరంలోని ఇరుకుగా ఉన్న పలు రోడ్లను వెడల్పు చేసి ట్రాఫిక్కు ఇబ్బందులేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరానికి బీజేపీ నాయకులు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా దొంగల తిరుపతిరావు, ఎంఏ జబ్బార్, ఎస్కే మీరా సాహెబ్, ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు , భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర





**మద్నూర్ /మార్చ్ 17 (అక్షరం న్యూస్ –కామారెడ్డి )**

రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల పోలీస్ స్టేషన్ ను నూతన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించారు. సోమవారం రోజున స్టేషన్ కు ఎస్పీ రావడం తో స్టేషన్ సిబ్బంది స్వాగతం పలుకుతూ ఆహ్వానం పలికారు. జిల్లా ఎస్పీ స్టేషన్ యొక్క రికార్డులు, కేసులు, తదితర విషయాలు స్టేషన్ సిబ్బంది ద్వారా తెలుసుకోవడం జరిగింది. సిబ్బందికి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. లా అండ్ ఆర్డర్ పక్కడబందిగా నిర్వహించాలని కోరారు. పోలీస్ మరియు ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పార్చుకోవాలని కోరారు. ఫిర్యాదు దారులకు స్నేహ పూరిత వాతావరణం కల్పించి వారి యొక్క సమస్యలను స్వీకరించి పరిష్కరించాలని కోరారు. ఫిర్యాదు దారులతో దురుసుగా, గంబీర్యంగా ప్రవర్తించరాదని తెలిపారు. స్నేహం చాటి వారితో స్నేహ పూరిత వాతావరణం కల్పించి ప్రజలలో ఉన్నటువంటి భయాన్ని పోగొట్టాలని కోరారు. సరిహద్దు మండలం ఉండటం తో ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. జూదం, మట్కా, దొంగతనాలు జరగకుండా పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ ద్వారా నియంత్రించాలని కోరారు. యువత తప్పు దారిలో పడకుండా వారికి ఉజ్వల భవిష్యత్తు కలుగే విధంగా అవగాన కల్పించాలని, నిరోద్యోగులు ఉంటే వారికి పోటీతత్వ లక్షణాలు ఏర్పర్చి వారి యొక్క జీవితాలు ఉజ్వలంగా ఏర్పడేటట్లు అవగాహన కల్పించాలని కోరారు. మండలంలో గ్రామాలలో అన్ని వర్గాల వారు సోదర భావంతో కలిసి మెలిసి మాత సమారస్యం ఏర్పాదేవిధంగా కలిసి మెలిసి చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఒక్కటే అనే భావనతో ఉండాలని కోరారు. చట్టాలను ఎవరు కూడా ఉల్లాగించారాదని తెలిపారు. చట్టాలను గౌరవించి పోలీస్ శాఖ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బోర్డర్ వరకు వెళ్లి అక్కడ ప్రాంతాన్ని పర్శిలించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో పాటు బాన్సువాడ డియస్పి సత్యనారాయణ, బిచ్కుంద సీఐ నరేష్, మద్నూర్ స్టేషన్ ఏ. ఎస్సై సుధాకర్ ఉన్నారు.

# పలు సమస్యలపై తాసిల్దార్, ఎంపీడీవో లకు బిజెపి నాయకుల వినతి పత్రం..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)**

సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో భాగంగా తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి తాసిల్దార్ ఎంపీడీవో ల కు వినతి పత్రం అందించారు. తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిశుభ్రత, దోమల నివారణ, వీధిలైట్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణం కొన్ని సమస్యలపై స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. వినతి పత్రంలో విన్నవించిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు స్వచ్ఛ పాలన అందించాలని కోరారు. తల్లాడ మండల కేంద్రంలోని ఇటీవల నిర్మించిన మరుగుదొడ్లు అందుబాటులో లేవని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని మహిళా సమస్యల దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం సాయిచంద్, చౌడా నాగేశ్వరరావు, వాడవల్లి నాగేశ్వరరావు, బెల్లంకొండ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆరెంపులలో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు.



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ మండలం ఆరెంపులజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారయణ అధ్యక్షతలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. మాజీ రూరల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బండి జగదీష్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలను ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా వ్రాసి మంచి మార్కులు తెచ్చుకొని అందరూ ఉత్తీర్ణత సాధించాలని తల్లి తండ్రులకు,గురువులకు,గ్రామానికి మంచి పేరు తేవాలని,పరీక్ష వ్రాసే ప్రతి ఒక్క విద్యార్థికి మంచి దుస్తులు బహుమతిగా అందజేస్తానని తెలిపారు.మండల సి ఐ టి యూ నాయకులు పెరుమాళ్ళపల్లి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అయిపోయేంత వరకు మొబైల్స్,టీవీలు చూడొద్దని,విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు,గురువులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు.ఈ వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు,జామెంట్రి బాక్స్ లు,పెన్స్,స్కేల్స్ లను రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పప్పుల రమాదేవి, పెరుమాళ్ళపల్లి ప్రభాస్ అందజేశారు.అలాగే ఉత్తర్ణత సాధించే ప్రతిఒక్క విద్యార్థికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని ఉపాధ్యాయులు మరియు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు దావూద్ , రిటైర్డ్ ఆర్ ఐ బొడ్డు కనకయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ పప్పుల రమణ,ఏ ఏ పి సి చైర్మన్ పి.విజయ,గత నెల రోజులుగా ఉచితంగా చల్లని నీటిని అందజేస్తున్న ఎస్ కె హైమత్, ఉపాధ్యాయులు కమల,ఎం.సతీష్,సి హెచ్ అశోక్,సుధాకర్,పార్వతి,కృష్ణ, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



# వైరా లయన్స్ క్లబ్ కు అవార్డులు పంట..

## సెకండ్ బెస్ట్ ప్రెసిడెంట్ గా చింతలపూడి వెంకటేశ్వరరావు ఫస్ట్ బెస్ట్ జోన్ చైర్మన్ గా పెనుగొండ ఉపేంద్రరావు ఉత్తమ సేవలకు 10 అవార్డులు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 17 (అక్షరంన్యూస్)**











వైరా లయన్స్ క్లబ్ కు ఉత్తమ సేవలకు గాను 10 సేవా అవార్డులు లభించాయి.. జూలై నుండి మార్చి వరకు వైరా లయన్స్ క్లబ్ 150 సేవా కార్యక్రమాలకు పైగా నిర్వహించి రీజియన్ లో నిలిచింది క్యాలెండర్ ఈవెంట్స్ యువత సాధికారిక అవార్డ్స్ హంగర్ రిలీఫ్ విద్యార్థులకు ఆర్థిక చేయుట కంటి కార్నియా సేకరణ దీనితో పాటుగా కుట్టు మిషన్లు ల్యాప్టాప్ లు బ్యానర్ ప్రజెంటేషన్ డయాబెటిస్ సేవా కార్యక్రమాలకు అవార్డులు లభించాయి.. ఆదివారం ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన రీజియన్ 5 మీట్ లో రీజియన్ చైర్మన్ డిపిసిరావు చేతుల మీదుగా ఈ అవార్డులను క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అందుకున్నారు.

ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ డి పి సి రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ రీజియన్ జోన్ లో ఉన్న వైరా క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఖమ్మం కొత్తగూడెం మిలీనియం సంపూర్ణ సింగరేణి శ్రీనగర్ తల్లాడ కల్లూరు 9 నెలల కాలంలో చేసిన అనేక సేవా కార్యక్రమాలకు అవార్డులు లభించాయని రానున్న మూడు నెలల కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండాలని క్లబ్ అధ్యక్షులకు సూచించారు వీటితో పాటుగా పర్మినెంట్ ప్రాజెక్టులకు కూడా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఉత్తమ జోన్ ఫస్ట్ చైర్మన్ గా పెనుగొండ ఉపేందర్ రావ్ సెకండ్ ఉత్తమ జోన్ చైర్మన్ గా ఉంద్రు వరలక్ష్మి ఉత్తమ సెకండ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును లైన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఉత్తమ సెకండ్ బెస్ట్ ట్రెజరర్ గా మరికంటి రాంగోపాల్ అవార్డులను అందుకున్నారు అదేవిధంగా బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డును అందించారు. వైరాలోని లయన్స్ క్లబ్బు లకు జిల్లాలో రీజియన్ లో ఉన్న క్లబ్బులకు అవార్డులు రావడం పట్ల గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించి జిల్లాలో క్లబ్బులు సేవలందించాలని పేర్కొన్నారు వైరా లయన్స్ క్లబ్ కు అవార్డులు రావడం పట్ల జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ తుమ్మలూరి మురళీధర్ రెడ్డి జిల్లా డిసి మదన్మోహన్ రేపాల డాక్టర్ వసుంధర దేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రెటరీ అబ్బూరి రమేష్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వై బుచ్చి రామారావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు లయన్స్ సభ్యులు సూతకాని జైపాల్ ముళ్ళపాటి సీతారాములు మాదినేని దుర్గాప్రసాద్ ఏపూరి రాజారావు పులి కృష్ణార్జున రావ్ రంగా సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య రాయపూడి వెంకటేష్ నూకల అన్నపూర్ణ గద్దె నీరజ పుష్పలత చింతోజు సీత కన్యధారి అనుమాయమ్మ జాల మహాలక్ష్మి చెరుకూరి శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు కొల్లా రాంబాబు కట్ల సురేష్ మిట్టపల్లి శ్రీనివాసరావు నల్లమోతు లక్ష్మీనారాయణ పిచ్చి రెడ్డి నంబూరి రామారావు నంబూరి శ్రీనివాసరావు పోలా శ్రీనివాసరావు తాళ్లపల్లి కృష్ణ మిట్టపల్లి రమణ మిట్టపల్లి శివ తదితరులు అభినందన లు తెలియజేశారు.

# కంచన పల్లి సొసైటీ చైర్మన్ రవీందర్ కు ఎమ్మెల్యే శ్రీహరిఘన నివాళి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 17:**
రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, కాంగ్రెస్ జిల్లానాయకుడు చీమలపాటి రవీందర్ జీ (60) ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. కంచనపల్లి పీఏసీఎస్ పరధిలోని రఘునాథపల్లి నుండి డైరెక్టర్ గా 2019 లో ఎన్నికయిన చీమలపాటి రవిందర్ 15 ఫిబ్రవరి 2019న చైర్మన్గా ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు. 20 ఫిబ్రవరి 2025 తో పీఏసీఎస్ పాలకవర్గం పదవీ కాలం ముగియగా, ప్రభుత్వం పీఏసీఎస్ పాలకవర్గం పదవీ హానికి కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడగించింది. రవిందర్ జీ మృతితో రఘునాథపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రవిందర్ కు భార్య విజయ, ఇద్దరు కుమారులు మధు, ప్రవీణ్, ఒక కుమార్తె మమత ఉన్నారు. రవిందర్ జీ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వ నృత దేహానికి రాష్ట్ర కో-అపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ములుగు అడిషనల్ కలెక్టర్ జి.మహేందర్,రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి,



కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యకుడు వై.కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, గంగిడి నర్సింహా రెడ్డి, లోనే శ్రావణ్ కుమార్, లింగాజీ, గొరిగె రవి, బొనాసి క్రాంతి కుమార్, ఫ్యాక్స్ డైరెక్టర్లు కావటి భాస్కర్, మూడు ధర్మ, రవి, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు మహమ్మద్ భాషుమియా, బంద కుమారస్వామి, టిఆర్ఎస్ నాయకులు వారాల రమేష్, గూడ కిరణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కదారి రవి, జెండా రాజేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు

# సిపిఐ(ఎం) యువజన నాయకులు సంక్రాంతి సతీష్ మృతి..

## నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) నేతలు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 17 (అక్షరంన్యూస్)**

సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు, యువజన నాయకులు సంక్రాంతి సతీష్ ఇటీవల అకాల మరణం చెందారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలోని వారి స్వగృహంలో దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరి తోపాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, పార్టీ నాయకులు దొడ్డపనేని కృష్ణార్జునరావు, మచ్చా మణి, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, షేక్ నాగుల్ పాషా, సంక్రాంతి పురుషోత్తమరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి చంద్రశేఖర్, చింతనిప్పు కృష్ణారావు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# గిరిజన దర్బార్ లో అర్జీలు స్వీకరించిన ఐటిడిఐ ఏపీఓ డేవిడ్ రాజు





**భద్రాచలం మార్చి 17(అక్షరంన్యూస్)**
గిరిజన దర్బార్ లో అర్జీలు పెట్టుకునే ప్రతి ధరఖాస్తుదారునికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్ లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లినందున, వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం ధరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళ లకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా తమ పంట పొలాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టు కున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డిసి రవీంద్రనాథ్, ఆర్ సిఓ గురుకులం నాగార్జున రావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్ఓ భాస్కర్, పివిటిజి అధికారి మణిధర్, ఎఫ్ డిసి ఉదయ కుమార్ , మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ప్రమీలబాయ్, సౌమ్య, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ కోసం మోడీ దగ్గరకు అందరం కలిసి వెళదాం

## పిలుపు ఇచ్చిన రేవంత్

'కేసీఆర్‌కు, బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా.. మనందరం వీలైనంత త్వరగా ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇవాళ శాసనసభలో బీసీ బిల్లుపై మాట్లాడిన సీఎం బిల్లుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు తాను నాయకత్వం వహిస్తానని ఈ సభా నాయకుడిగా మాటిస్తున్నానన్నారు.

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు కులగణన చేశాం.. ఫిబ్రవరి 4వ తేదీ 2024 నాడు క్యాబినెట్లో తీర్మానం చేశాం.. మూడు కోట్ల 58 లక్షల మంది సర్వేలో పాల్గొన్నారు.. సర్వేలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు.. 75 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కోరుతూ అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.. బిల్లు ఆమోదానికి సహకరించిన సభ్యులకు అభినందనలు తెలిపారు ముఖ్యమంత్రి. కలిసి కట్టుగా మనం ఉన్నామని సమాజానికి సంకేతం ఇచ్చాం.. అలాగే, గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదన ఉపసంహరించుకున్నామని అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి తెలిపారు.

అయితే, లీగల్ గా ఇబ్బంది అవుతుంది కాబట్టి గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటి నివేదిక పంపుతున్నాం.. రిజర్వేషన్ పెంచాలని.. బలహీన వర్గాలకు అండగా ఉండాలని మేం ఈ నిర్ణయం తీసుకున్నాం.. అందుకే ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తున్నాం.. చట్టబద్ధత కోసం ఇవాళ సభలో బిల్లులు ప్రవేశ పెట్టాం.. ఏ వివాదాలకు పోకుండా.. బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. సభా నాయకుడిగా రిజర్వేషన్ సాధనకు నాయకత్వం వహిస్తాను.. కేసీఆర్ కి విజ్ఞప్తి చేస్తున్నాను.. సభకు రండి.. అన్ని రాజకీయ పార్టీలు కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి పోదాం.. చట్టాలు మనకు అనుకూలంగా రాసుకున్నవే.. 42 శాతం రిజర్వేషన్లు అమలు తీసుకొద్దామన్నారు. ప్రధాని దగ్గరికి పోదాం.. వీలైనంత తొందరగా%ొ% ప్రధానినీ అపాయింట్మెంట్ అడుగుతాం.. బీజేపీ ఎమ్మెల్యేలు, కిషన్ రెడ్డి ద్వారా ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఫిక్స్ చేయించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, రాహుల్ గాంధీని కలిసే విషయం మా పీసీసీ తీసుకుంటారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. సుప్రీం కోర్టు, జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్ ఇవ్వలేమన్నది.. అందుకే తెలంగాణలో సర్వే చేశాం లెక్కలు నూటికి నూరు శాతం కరక్టే.. బలహీన వర్గాలు 56.3 శాతం జనాభా ఉంది.. ఇవాళ తీర్మానం కాదు చట్టం చేశాం.. కామారెడ్డి తీర్మానానికి మేం కట్టుబడి ఉన్నాం.. బీసీలు పాలితులు కాదు%ొ% పాలకులు అవ్వాలి అని కోరారు. అందుకు మేం కృషి చేస్తున్నాం.. మాకు వచ్చిన నాలుగు ఎమ్మెల్సీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి అవకాశం కల్పించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.



# వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుచ్చి రామారావు జన్మదిన వేడుకలు.





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 17 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో లయన్ జిల్లా కమిటీ సభ్యులు వై బుచ్చి రామారావు జన్మదినం పురస్కరించుకొని వరసిద్ధి వినాయక మందిరంలో కేక్ కట్ చేసిన అనంతరం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గోశాల్లో జరిగిన కార్యక్రమంలో పోలా శ్రీనివాసరావు పుట్టినరోజు పురస్కరించుకొని గోశాలకు కావలసిన సామాగ్రి అందించారు ఈ సందర్భంగా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోవులను పూజిస్తే 30 కోట్ల దేవతలు పూజించినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల పండితులు ఆశీర్వచనం అందించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు కన్యధారి హనుమాయమ్మ మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ రాయపూడి వెంకటేష్ కట్ల సురేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 17 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కామిశెట్టి కల్యాణ మండపంలో కుదురుపాక ప్రవల్లిక పుష్పాలంకరణ వేడుక హాజరై చిన్నారులను ఆశీర్వదించారు వారి వెంట మందడపు శంకర్రావు డాక్టర్ కుదురుపాక మోహన్ రావు శ్రీనివాస్ కొదురుపాక లింగయ్య తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల



మహేశ్వరం, కందుకూరు, మార్చి 17: దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన సోమవారం పాల్గొని మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగాల ఫలితంగానే ఇక్కడ ప్రపంచస్థాయి పరిశ్రమలు స్థాపితమవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంపై లేనిపోని బురద జల్లాలని చూస్తున్నాయని, ఎవరు ఎంత మొత్తుకున్నా రాష్ట్ర ప్రజలు, రైతులు మాత్రం కాంగ్రెస్ వైపే ఉన్నారన్న విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్‌సిటీ అథారిటీలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలను కలిపేందుకు కృషి చేస్తానని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. మహేశ్వరం ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చిన ఆయనకు కందుకూరు మండలంలోని నేదునూరు, బాచుపల్లి, జైత్వారం, పులిమామిడి, ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, పెద్దమ్మతండా, దావుత్‌గూడతండా గ్రామాలకు చెందిన అఖిలపక్ష పార్టీల నాయకులు ఫ్యూచర్‌సిటీ అథారిటీలో తమ తొమ్మిది గ్రామాలను కలపాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో ఈ విషయమై సీఎంతో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు.

# విజయవిహార్ పార్కులో మంటలు



నాగార్జునసాగర్, మార్చి 17 : ప్రపంచ పర్యాటక కేం ద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ హిల్ కాలనీలో గల విజయ విహార్ అతిథి గృహం పార్కులో సోమవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఎకరం మేర గడ్డి కాలి బూడిదైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రధాన గేటు వెంట ఉన్న పార్కులో ఉన్న ఎండిన గడ్డిపై మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ తాగి ఆర్పకుండా వేయడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. విషయం తెలుసుకున్న మేనేజర్ కిరణ్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని చెట్ల కొమ్మలు, బకెట్లలో నీళ్లు తీసుకొచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సాగర్‌లో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో ఇక్కడ అడవిలో, పార్క్‌లో మంటలు చెలరేగినపుడు ఆర్పడం కష్టంగా మారింది. కేవలం చెట్ల కొమ్మలు, ఇసుక, బిందెలు, బకెట్లతో నీళ్లు పోసి మంటలు ఆర్పాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది వేసవిలో విజయ విహార్ అతిథి గృహంలోని పార్కులో మంటలు అంటుకుని ఎకరం మేర గడ్డి తగలబడుతున్నా పర్యాటక శాఖ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. మంటలు ఆర్పేందుకు సమీపంలో ట్యాంకరుతో నీటిని అందుబాటులోకి ఉంచుకో వడం, మంటలు ఆర్పే సిలెండర్లను తెప్పించడం, ఎండిన గడ్డి తొలగించడం వంటి ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాలని స్థానికులు, పర్యాటకులు చెబుతున్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

### బీసి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ మణి దీప్తి

### మార్చి 31, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి

### ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహణ

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -17 అక్షరం న్యూస్

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , మార్చి 31, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బీసి గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ మణి దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే బీసీ బాలికల బాలుర పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9 (ఇంగ్లీష్ మీడియం) తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.ఆసక్తి గలవారు మార్చి 31 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఉంటుందని, వివరాలకు %https://mgtbcadmissions.org% ను పరిశీలించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ద

## సేవా గుణం ఆరోగ్య రహస్యం- రేవా ప్రధాన కార్యదర్శి జన్మదినం సందర్భంగా వక్తలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

సట్టు ముత్యాలు, రేవా ప్రధాన కార్యదర్శి , 84 వ జన్మదినం ఎన్టీపీసీ రేవా ఆధ్వర్యములో సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వికాస కేంద్ర ఎన్టీపీసీ పి టి ఎస్ లో జరిగింది. ఈ సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల రా%శ్%కిషన్ అధ్యక్షత వహించారు .ముత్యాలు అన్న అందరికీ ఆత్మీయుడు మరియు సేవా గుణం అతని ఆరోగ్య రహస్యం అని అందరూ ప్రశంసించారు, అభినందించారు. కేక్ కట్టింగ్ అనంతరం రేవా సభ్యులు, మిత్రులు , వెల్ విషర్స్ పెద్దంపేట శంకర్, పంజా నర్సయ్య, నారాయణ రెడ్డి, కలవేని రాజమల్లు, సత్య నారాయణ, ఐలయ్య , సాంబ మూర్తి, క%శ్%రుద్దీన్ , మోహన్ , రెమ్మ రాజేశం, దేవేందర్ రెడ్డి, అంజయ్య, కొమ్ము గోపాల్, రత్తయ్య, మరియు సంఘ%శ్% కార్యవర్గ సభ్యులు తిరుమల సురేందర్ , దుర్గం నర్సయ్య, చెప్యాల శ్రీపతి రావు, లాలయ్య, డి ఎన్ పోచయ్య, హెచ్ వి గోపాల్ రెడ్డి మరియూ అధిక సంఖ్యలో రేవా సభ్యులూ పాల్గొన్నారు. ఇదే సమావేశం లో సీనియర్ విశ్రాంత ఉద్యోగి అంజయ్య ను సన్మానించారు.

# పాదయాత్రను జయప్రదం చేయండి - సీపీఐ




జఫర్ గడ్, మార్చి17,అక్షరం న్యూస్ :

జఫర్గఢ్ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 22 23 తేదీలలో ముఖ్యంతండా గ్రామం నుండి ప్రారంభించి 23న ఆర్డీవో కార్యాలయం ముందు ముగింపును జయప్రద%శ్% చేయాలని పార్టీ కరపత్రాలను ఆవిష్కరణ చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు జువారి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ%శ్%లో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని గత బీఆర్ఎస్ హామీ ఇచ్చింది కానీ ఎక్కడ కూడా చుక్క నీరు ఇచ్చినా పాపాన పోలేదన్నారు పొలాలు ఎండిపోయినా భూగర్భ జలాలు అడుగంటి పోయిన పశువులకు నీళ్లు దొరికే పరిస్థితి లేదు అందుకోసం ఉప్పుగళ్ళు గ్రామంలో రిజర్వాయర్ ద్వారా సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని ఉద్దేశ్యం తో జరుగుతున్నా పాదయాత్ర ను జయప్రదం చేయాలని ఆయన మండల రైతాంగానికి ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎండీ యాకుబ్ పాషా పెండ్యాల సమ్మయ్య రడాపక సత్తయ్య ఎండీ జాఫర్ నాగరాజు సురేందర్ మల్లయ్య కిరణ్ తదితరులతో రైతులు పాల్గొన్నారు.

## 7.2 లక్షల రూపాయల తో మల్యాపూర్లో 100 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మల్యాపూర్లో ఉన్నటువంటి చెరువుకు సమీపంలో ఉన్న 63క్వా ట్రాన్స్ఫార్మర్ను లోడ్ పెంచుతూ 100క్వ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ ను చెరువు నుండి సురక్షితంగా నిర్మించారు.దీని వల్ల వర్షాలు లో చెరువు నీరు ఎక్కువ ఉండడం వల్ల ట్రాన్స్ఫార్మర్లో నుంచి తప్పించి లోడ్ఎకు దగ్గరగా పెట్టడం వల్ల మంచి వోల్టేజ్ కూడా వినియోగదారులకు ఉంటుంది.

# తెలంగాణ రాష్ట్ర సాహిత్య రత్న అవార్డు గ్రహీత సదానందం కు ఎండి రజాక్ ఆధ్వర్యం లో సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 17 /అక్షరం న్యూస్ -



రుద్రంపూర్ లోని ప్రగతి వనం పార్క్ పరిధిలో సోమవారం కొత్తగూడెం ఏరియా కల్చరల్ స్పోర్ట్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆధర్యంలో పి .వి.కే 5 షాఫ్ట్ మాజీ ఉద్యోగి జినుకుల సదానందం కు తెలంగాణ రాష్ట్రసాహిత్య రత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఐఎన్టియు సి నాయకులు మరియు కళాకారులు, క్రీడాకారులు, వారికి ఐ ఎన్ టి యుసి ఏరియా కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా సన్మానం చేశారు, రజాక్ మాట్లాడుతూ వారు ఎన్నో నాటికలు రచించడం జరిగింది అంతే కాకుండా, సినీ సాహిత్య రంగంలో పాటలు రచించారు, అలాగే సింగరేణి ఉత్పత్తి కోసం స్ఫూర్తిదాయకమైన పాటలు రాసి ఉద్యోగులను ఉత్తేజ పరచడంలో ఆయనకు ఆయనె దిట్ట, సింగరేణి సంస్థలో ప్రతి సంవత్సరం జరిగే సేఫ్టీ అన్యువల్ డే లో సంస్కృతి కార్యక్రమంలో అనేక ప్రదర్శనలు ఇచ్చి ఎందర్నో కళాకారులను తీర్చిదిద్దారు, అని తెలుపుతూ, ఈ మధ్యకాలంలో మరణించినటువంటి కళాకారులు ఆరోగ్యరాజ్, బొడ్డు శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్కే గౌస్, భీముడు, సకినాల సమ్మయ్య, గోపి కుమార్ స్వామి, ఈ మోహన్ రెడ్డి, కుమార్, శనగరపు కుమార్, సిహెచ్ సాగర్, సీనియర్ కళాకారులు దేవ సహాయం, వెంకటేశ్వర్లు,లచ్చన్న ,కాయితం శ్రీనివాస్,ఆధార్, టిఆర్ఎస్ రాజు, జీవెల్ శ్రీనివాస్, క్రాంతి కుమార్, ధర్మరాజు, వెంకటేశ్వర్లు రంగినేని, లక్ష్మీనారాయణ కోరి, రమాకాంత్, మహేష్, రాజేంద్రప్రసాద్, పిట్ట శ్రీనివాస్, రాజేశ్వరరా వు,కృష్ణ, వీరన్న,, కుమార్ ,వెంకటేశ్వర్లు, రవికుమార్ ,నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం రాష్ట్రంలో దిష్టిబొమ్మల నాటకం కొనసాగుతుంది

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి/ కరీంనగర్, మార్చి 17 (అక్షరం న్యూస్)



తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ రెండు చేతులు కలిపి ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వ ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, శాసన సభ్యుడు జగదీశ్వర రెడ్డి ల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడం , ఇటు బి ఆర్ ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం జరుగుతుంది తప్ప ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో ఒకటైన రైతు రుణమాఫీ పూర్తి చేయకపోవడం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయకపోవడం,వితంతుల ఆసరా పెన్షన్లను మంజూరు చేయకపోవడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇరు పార్టీలు చేసే నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని , రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లలో ప్రజలు బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## అన్నారుగూడెంలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీ ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీసీ రోడ్డుకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో సిసి రోడ్లు మంజూరైనట్లు వెల్లడించారు. గ్రామంలో మట్టి రోడ్లను సిసి రోడ్లుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవిందు సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతికి ధన్ ఖడ్ కు ఎంపీ రవిచంద్ర పరామర్శ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ:ఇటీవలే అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత కోలుకుని పార్లమెంట్ కు హాజరైన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు. పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్లో ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. ప్రజలు, దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం పట్ల ఎంపీ రవిచంద్ర ఆనందం వ్యక్తం చేశారు. మరింత కాలం ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతిని కలిసి పరామర్శించిన వారిలో తెలంగాణకు చెందిన భాజపా ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా ఉన్నారు.

## 20న వైరాలో జిల్లా రైతు సభ

### జయప్రదం చేయండి ..అడపా



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 17 (అక్షరంన్యూస్)

మార్చ్ 20వ తారీకు ఉదయం 9 గంటలకు వైరా కమ్మవారి కల్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా 21 మహాసభలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ నాయకులు అడపా రామకోటయ్య పిలుపునిచ్చారు వైరాలో రామకృష్ణ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి రైతుల చైతన్యంతో పోరాటాలకు సమయత్తం చేయనున్నట్లు వారు తెలిపారు. పంటలు రుణమాఫీ రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేసి రైతుల విశ్వాసాన్ని చాటాలని ప్రభుత్వానికి సూచించారు మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసి దళారీల చేతిలో బలికాకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సమావేశంలో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు యామాల గోపాలరావు దొబ్బల కృష్ణ కొండ రామకృష్ణ నల్లమోతు నల్లమోతు నరసరావు బండారుపల్లి ముత్తయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### సాగు జలాలు అందించి పంటలను కాపాడండి..

## తెలంగాణ రైతు సంఘం..

### డిఈఈకి వినతి పత్రం..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)

సాగు జలాలు అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎస్పి డిఈ కి వినతిపత్రం సమర్పించారు, సందర్భంగా న్యాయరల్ నాయకులు మాట్లాడుతూ తెలగవరం మైనర్ కింద వాయకట్టు రైతులకు సాగు జిల్లాలు అందగా వరి పంటలు బెట్ట కొట్టి, నిలువునా ఎండిపోతున్నాయన్నారు, వారాబంధి లేకుండా కంటిన్యూగా నీరు అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య హే భవాని పులి వెంకట నరసయ్య ఎం కృష్ణయ్య ఎస్ వెంకట నరసయ్య పులి నాగేశ్వరరావు కె ఆదినారాయణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ..



**సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరు గారెంటీలను అమలు చేయాలి.**

**తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా,**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర అధ్యక్షతన జరిగిన ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కెసిఆర్ ను గద్దించినట్లే రేవంత్ రెడ్డిని దించుతారని, ఇచ్చిన హామీలకు బడ్జెట్లో నిధులు కేటాయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు, రెండవసారి నేనే ముఖ్యమంత్రి అవుతా అంటున్న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుపరచకపోతే మళ్ళీ కూడా కష్టమవుతుందన్నారు, ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు వెంట పడతామని హెచ్చరించారు, అన్ని వర్గాలను సమీకరించి పోరాడుతామన్నారు, అప్పులు చేశారని చెప్తున్నారు, ఎన్నికల ముందు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు, ఇంద్రమ్మ ఇల్లు అన్నారు గ్రామ సభలు అన్నారు ఆ ఊసే లేదన్నారు, బడ్జెట్లో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి అమలుపరచాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, ఐద్వా నాయకురాలు సేలం పకీరమ్మ, తదితరులు పాల్గొన్నారు, అనంతరం తాసిల్దార్ సురేష్ కు వినతిపత్రం సమర్పించారు.



# వినోబా నగర్‌లో మంచినీటి సమస్య పరిష్కరించాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం 28వ డివిజన్ పరిధిలోని వినోభానగర్ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సూచన మేరకు స్థానిక డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, 28వ డివిజన్ అధ్యక్షులు కొండ సురేష్, డివిజన్ యూత్ అధ్యక్షులు పోయిల రవి ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినోభానగర్ లో సుమారు 300 ఇండ్లకు గత నెల రోజులుగా సింగరేణి నుంచి సరఫరా అయ్యే మంచినీరు నిలిచిపోయిందని, లీకేజీలతో ఉన్న పైప్లైన్ల మరమ్మత్తుల దృశ్య యాజమాన్యం నీటి సరఫరాను నిలిపివేసిందన్నారు. ఇప్పటికీ నెల రోజులు గడుస్తున్న మరమ్మత్తు పనులు పూర్తి చేసి మంచినీరు సరఫరా చేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే మంచినీటి సరఫరా పునరుద్ధరణ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పల్లె సారయ్య, నంది నగేష్, పల్లె ప్రశాంత్, మేకల శ్రీనివాస్, విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సంక్షేమానికి రెండు కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కృషి అభినందనీయం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్థానిక గోదావరిఖనిలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం తరపున విలేకరుల సమావేశం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా తాజా మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తఫ పాల్గొని, మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తూ, ముస్లిం సోదరుల కుటుంబాల వివాహ కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు షాదీ ఖానా నిర్మాణాలకు రెండు కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి,మంత్రివర్యుల దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం తరుపునగౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లోకాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సభ్యత్వ రుసుం కోసం సొసైటీని ఎవరు సంప్రదించలేదు..

**సభ్యత్వం వద్దు అనుకున్న వారికి రుసుంను తిరిగి చెల్లించడానికి సొసైటీ సిద్ధం**

**ఇళ్ల స్థలం మాకు వద్దని లిఖితపూర్వకంగా రాసిస్తే వెనక్కి ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు ..**

**స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శుల ప్రకటన..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)**

కేసీఆర్ మ్యూచువల్ కో ఆపరేటివ్ జర్నలిస్ట్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ (స్థంబాద్రి హౌసింగ్ సొసైటీ) లో సభ్యత్వం పొందిన సభ్యులు తమకు సొసైటీ సభ్యత్వం వద్దు అని, సొసైటీ నుండి వచ్చే ఇళ్ల స్థలం కూడా వద్దు అని భావించిన సభ్యులు నేరుగా సొసైటీ కార్యాలయం లో స్వయంగా దరఖాస్తు చేసుకుంటే వారికి సొసైటీ కి చెల్లించిన రుసుం తిరిగి చెల్లించడానికి సొసైటీ సిద్ధం గా ఉందని స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష ,కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కానీ ఇప్పటివరకు ఏ సభ్యుడు కూడా తాము చెల్లించిన సొసైటీ సభ్యత్వం రుసుం వెనక్కి ఇవ్వాలని లిఖితపూర్వకంగా దరఖాసు చేయలేదని వారు స్పష్టం చేశారు. సొసైటీ తోసంబంధం లేని వ్యక్తులు సొసైటీ పై విమర్శలు చేస్తూ జర్నలిస్టులను గందరగోళానికి గురి చేయవద్దని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## భరతనాట్యంలో ఉగాది బాల పురస్కారం.. అందుకున్న... వడ్డే రామారావు మనవరాలు లిఖిత సాయిశ్రీ..

**హైదరాబాదు రవీంద్ర భారతిలో అవార్డు అందజేత..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)**



భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, లీలావతి మనవరాలు చిన్నారి లిఖిత సాయిశ్రీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వవాసు నామ సంవత్సరం సందర్భంగా ఉగాది బాల పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారి లిఖిత సాయి శ్రీ భరతనాట్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డును సొంతం చేసుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఉగాది బాల పురస్కార్ అవార్డు అందుకున్నారు. చిన్నారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరతనాట్య గురువు కనతాల ఫణి, నిహారిక తదితరులు పాల్గొన్నారు



## తల్లాడలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)**

తల్లాడలో సీసీ రోడ్డుకు తల్లాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. బస్టాండ్ వెనుక ప్రాంతంలో సిసి రోడ్డు నూతనంగా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు లేక స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, దాని దృష్టిలో పెట్టుకొని రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యాచ వరకు విజయ రెడ్డి, గుండ్ల కృష్ణ, పంతంగి శ్రీనివాస్, కందికొండ నర్సిరెడ్డి, కోటేరు సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ 'ఏ' బ్లాక్ లో ఉచిత వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ చాంద్ పాషా**




**శేరిలింగంపల్లి మార్చి 17 అక్షరం ప్రతినిధి**

కొండాపూర్ డివిజన్ పరిధిలో "నిర్మాణ్ ఆర్గనైజేషన్" సౌజన్యంతో డాక్టర్ బి రాజేష్ ఆధ్వర్యంలో ప్రేమ్ నగర్ 'ఏ' బ్లాక్ లో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్, వారి బృందం మాట్లాడుతూ.. కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, థైరాయిడ్, బ్లడ్ టెస్ట్ లు చెక్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన చాంద్ పాషా మాట్లాడుతూ కాలనీలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఇందులో కాలనీ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని వారి ఆరోగ్య సమస్యలు డాక్టర్లకు తెలిపి వారు సూచించిన మేరకు మెడిసిన్స్ వాడాలని తెలిపారు. క్యాంపు నిర్వహించిన డాక్టర్ రాజేష్ వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, డాక్టర్ నారాయణ, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ పూర్ణిమ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జలీల్, జహీర్ వారి బృందానికి చాంద్ పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వారసంత అంగడి వేలం పాట వాయిదా

**-ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు..**

**-అంగడి వేలం ధరను తగ్గించాలని అధికారులకు కాంట్రాక్టర్లు విజ్ఞప్తి.**



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 17(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ వారసంత అంగడి వేలం పాటను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.వారసంత అంగడి వేలం పాటకు 11 మంది కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. కోటి 26 లక్షల 27 వేల 300 రూపాయల నుంచి పాటను మున్సిపల్ సిబ్బంది ప్రారంభించారు. దాదాపు 30 నిమిషాల పాటు వేలం పాటను మున్సిపల్ సిబ్బంది ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్లు ఎవరు కూడ పాటను పాడేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో సోమవారం వారసంతా అంగడి వేలం పాట వాయిదా పడింది .గతంలో కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్ అంగడితో నష్టపోయాడని తక్షణమే అంగడి వేలం ధరను తగ్గించాలని అధికారులకు కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేశారు. వేలం పాటను ఎక్కడి నుండి ప్రారంభించాలనే విషయాన్ని గతంలో జరిగిన టెండర్ ఆధారంగా నిర్ణయించామని తగ్గించడం అనేది తమ చేతిలో లేదని ఈ విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లి వేలంపాట నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.వేలం పాటను తగ్గించిన తర్వాతే అంగడి వేలం నిర్వహించాలని పలువురు కాంట్రాక్టర్లు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.కొత్తగా ఎవరైనా వేలం పాటలో పాల్గొనేందుకు దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో చోరీ



**పెద్దపల్లి రూరల్ మార్చ్ 17 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం పెద్దకాల్వల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు.గుర్తు తెలియని వ్యక్తులుగా తెలిపిన గౌడ కుల సంఘ నాయకులు స్థానికులు తెలిపారు

## ధాన్యం వేలం డబ్బులను మిల్లర్లు జమ చేయాలి

**.... అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 17 అక్షరం న్యూస్:**

2022-23 యాసంగి ధాన్యం వేలం సోమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో. ధాన్యం సోమ్ము జమ పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి 2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని, ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని, ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మీడియా ప్రమాణాలు దిగజారుతున్నాయి

## దేశ విదేశాల్లో కార్యాలయాలు, తప్పుడు కథనాల ప్రసారమే లక్ష్యం.

## సోషల్ మీడియా పై కట్టడి అవసరం.

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి ,మార్చి 17**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

మీడియా లో ఉన్నాం కదా అని , ఇష్టా రాజ్యంగా ప్రవర్తిస్తే ఎలా. ? సోషల్ మీడియా అందుబాటులో ఉంది కదా అంటూ ఏమైనా రాసే స్వేచ్ఛ దుర్వినియోగం అవుతుంటే ఎవరైనా ఎన్నాళ్లు భరిస్తారు ? ఎన్ని చట్టాలు రూపొందించినా సోషల్ మీడియా ఆగడాలు ఆగడం లేదు, ఉన్నది లేనట్టుగా,లేనిది ఉన్నట్లుగా, పార్టీల పరంగా రాజకీయ ప్రయోజనాల కోసం సోషల్ మీడియా పని చేస్తుందని మనందరికీ తెలిసిన విషయమే, స్వేచ్ఛా కు కూడ పరిమితులుండాలి.అది ఎవరైనా సరే, కొందరికి మినహాయింపు ఎలా ఉంటుంది ? ఆ కొందరే సమాజం లో విషం కలిపే ప్రయత్నం చేస్తున్నారు. దాంతో జర్నలిజం బద్నామ్ అవుతుంది. గత 20 సంవత్సారాల క్రితపు పరిస్తితులు నేటి పరిస్తితులను బేరీజు వేసుకుంటే, సాంకేతికంగా మనం ముందడుగు వేసినా వ్యక్తి గా విలువలను కోల్పోయాం. మన భావాలు, మన ఆలోచనలు కలుషితం అవుతున్నాయి. ఇది అభివృద్ధి జరిగినట్లు సర్దుకోవాల, లేక దిగజారుతున్న సమాజ విలువల్లో ఇరుక్కున్నామని అనుకోవాలో అర్థం కాని ప్రశ్న. మీడియా స్వేచ్ఛా పేరు పై సోషల్ మీడియా రాజకీయానికి వాడుకోవడం, పైగా అందులో విష సంస్కృతి నింపి సమాజం లో వ్యాప్తి చేయడం సబబు కాదు. దుబాయ్,సింగపూర్ లాంటి దేశాల్లో ఆఫీసులు తెరిచి సమాజం లో అస్తిరత సృష్టించేందుకు రేయింబవళ్లు కొందరు పని చేస్తున్నారు, పైగా వీరికి జీత భత్యాలు కూడ అందుతున్నాయి. ఒక లైక్ కొడితే ఇంత,ఒక ట్వీట్ చేస్తే ఇంత అంటూ రేట్లు ఫిక్స్ చేసి వారికి పేమెంట్స్ చేస్తున్నారు. ఇదంతా దేనికి ? పాలక వర్గానికి చిక్కులు తేవడం కోసం జనాలను తప్పు దోవ పట్టించడం కాక మరేంటి, ఇదే విషయాన్ని ప్రజల మధ్యకు వెళ్ళి చెప్పే ధైర్యం ఎందుకు చేయలేక పోతున్నారు ? మహిళా రాజకీయ నేతల ఫోటోలను మార్ఫింగ్ చేసి వికృతిగా జనాలకు ఇదే నిజం అంటూ పంచడం. మామూలు విషయంగా మారింది, మతాల మధ్య ద్వేషం నింపి, రెచ్చ గొట్టే పోస్టులతో జనాలను ఉద్రేక పరచడం మనం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి పరిస్తితుల్లో సోషల్ మీడియాను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయంగా ఎదగడానికి డబ్బున్నోడు నలుగురిని పని లో పెట్టుకుని అదే పని గా విష ప్రచారాలు చేయడం తో సమాజం పై ప్రభావం పడుతుంది, తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళతాయి.తద్వారా పరిస్తితులు అదుపుతప్పే ఆస్కారం ఉంటుంది. పరిస్తితులు ఎంత వరకు దిగ జారుతుంటే చరిత్ర నే తప్పుగా ప్రచారం చేయబడుతుంది. కొన్ని సార్లు ఏది నిజమో ఏది అబద్ధమో , ఏది నమ్మలో , ఏది నమ్మ కూడదో అనే గందర గోళ పరిస్తితులు ఏర్పడుతున్నాయి. ఇలాంటి సోషల్ మీడియా పని తనం పై చాలా మంది అసహనం వ్యక్త పరుస్తున్నారు. అందుక్కారణం లేక పోలేదు, యూట్యూబ్, సోషల్ మీడియా వేదికల ద్వారా అనేక మంది వ్యక్తులు తప్పుడు వార్తల ను విశ్లేషిస్తూ కథనాలను రాస్తూ తమను తాము జర్నలిస్టులు గా ప్రచారం చేసుకుంటున్నారు.ఏదో ఒక ఛానెల్ పెట్టుకుని, ఏదో ఒక రాజకీయ పార్టీ కు తొత్తులుగా వారికి అనుకూలంగా వార్తలు ప్రసారం చేయడం, కథనాలు రాయడం, సమాజం లో అస్తిరత సృష్టించే విధంగా అసత్య సమాచార వ్యాప్తి కు సహకరించడం, సమాజం లో మనం రోజూ చూస్తున్న విషయంగా మారింది. వీరి తాకిడికి అసలు జర్నలిస్టులు వెనక్కినెట్టి వేయబడుతున్నారనేది కూడ వాస్తవ విషయమే. కొంత మంది మాత్రమే నిజాయితీ గా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. పైగా వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు. మీడియా అనే సాకు తో సమాజం లో సంచలనాత్మక వార్తల పేరు తో జనాలను తప్పుదోవ




పట్టించడం, అసత్య సమాచారం వ్యాప్తి చేసే వారి పై ప్రభుత్వాలు చర్యలకు పూనుకుంటే దాన్ని మీడియాపై దాడిగా పరిగ ణించడం సబబు కాదేమో అనేది నా వ్యక్తి గత అభిప్రాయం. జర్నలిజం ముసుగులో కొందరు చేస్తున్న హంగామాను మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ పరిస్తితుల్లో మీడియా వ్యవస్థలో జర్నలిస్టులుగా గుర్తింపు పొందేందుకు అర్హతలను నిర్ధారించాల్సిన అవసరం ఎంతో ఉంది. జర్నలిజం అనేది ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పరిగణించబడే అత్యంత బాధ్యతాయుతమైన వృత్తి. ఇది యథార్థమైన, సమగ్రమైన, సమాచార పూర్వకమైన వార్తలను సమర్పించడమే కాకుండా, సమాజానికి ఉపయోగకరమైన విశ్లేషణ, విమర్శలను అందించాలి. అసలైన జర్నలిస్ట్ కోడ్ ఆఫ్ ఎథిక్స్ పాటిస్తారు. ఇవి పాటించకుండా యూట్యూబ్లో అబద్ధపు వార్తలు ప్రచారం చేయకూడదు. వ్యూస్, ఆదాయం కోసమే పనిచేసే, జర్నలిస్ట్ వృత్తి అభాసు పాలవడం తో పాటు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వాలు కూడ ముదుకు వస్తాయి. ఆ అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.! కొన్ని సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం క్రిమినల్ న్యాయ వ్యవస్థలో కీలకమైన మార్పులు చేసింది. భారతీయ న్యాయ సంహిత నిబంధనల ప్రకారం, అసత్య ప్రచారం అవాస్తవాలను వ్యాప్తి చేయడం వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయి.

కానీ అవి అమలు కావడం లేదు. అందుకే జర్నలిజం, మీడియా వ్యవస్థ మొత్తం మార్పులకు లోనవుతోంది. సాంకేతిక అభివృద్ధి కారణంగా జర్నలిజం అందరికీ అందుబాటులోకి వచ్చినా, ఇది వృత్తిపరమైన ప్రమాణాలను దిగజారుస్తోంది. జర్నలిజం పేరు చెప్పుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని కట్టడి చేయడం చాలా అవసరం.తద్వారా జర్నలిజాన్ని,దాని విలువలను రక్షించిన వారమౌతాం.

# విద్యార్థులతో పేపర్ కరెక్షన్

- బాధ్యతారహితంగా విద్యార్థులతో ప్రీ ఫైనల్ ఎగ్జామ్ పేపర్ల కరెక్షన్ చేయించిన స్కూల్ ఇన్చార్జి, హెచ్ఎం..
- ఏకంగా పాఠశాలలో మొబైల్ ఫోన్ చూస్తూ రాసిన పేపర్లను కరెక్షన్ చేసుకుంటున్న విద్యార్థులు
- చందనాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ లో..
- ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోయేలా చేస్తున్న సదరు ఉపాధ్యాయులు
- విద్యార్థులు రాసిన పరీక్ష పేపర్లను కరెక్షన్ చేయనంత బిజీ నా
- విద్యార్థులతో పేపర్ కరెక్షన్ చేయించవచ్చని డిప్యూటీ డిఈవోలు చెప్పినట్లు పాఠశాల హెచ్ఎం పలుకులు...
- ఒంటి పూట బడి అని, విధుల్లో లేమని సమాధానం..

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 17 అక్షరం న్యూస్:**

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే బాధ్యతారహితంగా వ్యవహరించి, విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను అదే విద్యార్థులచే కరెక్షన్ చేయించిన ఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని చందనాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం చోటు చేసుకుంది. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ సంబంధించిన ఇంగ్లీష్ సబ్జెక్టు ఎక్జామ్ పేపర్లను కరెక్షన్ చేసే మార్కులు వెల్లడించే బాధ్యత కలిగిన ఉపాధ్యాయులు, బాధ్యతారాహితంగా వ్యవహరించి, అదే తరగతి విద్యార్థులతోనే, రాసిన పేపర్లు కరెక్షన్ చేయించి ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను మంటగలిపారు. ఈ విషయంపై సంబంధిత పాఠశాల హెచ్ఎం ఎం. లక్ష్మి ని వివరణ కోరగా డిప్యూటీ.డీఈవోలు విద్యార్థులతో ఎగ్జామ్ పేపర్ కరెక్షన్ చేయించుకోవచ్చని సలహా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అసలు ఆ డిప్యూటీ.డీఈఓ లా నియామకం 2013 లోని ముగిసిపోయిన, డిప్యూటీ.డీఈఓ లు చెప్పినట్లు, విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం చెప్పడం కొసమెరుపు... విద్యార్థులతో ఎగ్జామ్ పేపర్ లను కరెక్షన్ చేయించడం తప్పుకాగా, ఏకంగా పాఠశాలలో విద్యార్థులు మొబైల్ ఫోన్ చూస్తూ తమ పేపర్లను కరెక్షన్ చేసుకుంటున్న తీరు ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ ఉన్నదా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యావంతులు విజ్ఞప్తి చేస్తున్నారు..



# ఉచిత ఆర్మీ శిక్షణ కోరకు దరఖాస్తు చేసుకోవాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి–17 అక్షరం న్యూస్**



అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధ మయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం , వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అగ్నిపథ్ రాత పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అభ్యర్థులకు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని , దరఖాస్తు చేసుకున్న ఫారం తో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 9440167222,8333044460,9573688952 నెంబర్లలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ స్వయంభు నాగలింగేశ్వర ఆలయంలో శివ పార్వతి కళ్యాణం

## ధారణ వేసుకున్న పార్వతులకు, భక్తులకు బ్రాహ్మణ ఆశీర్వాదం అక్షింతలు





**పెద్దపల్లి రూరల్ మార్చి 17 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని శ్రీ వేములవాడ అనుబంధ దత్తత దేవాలయమైన శ్రీ స్వయంభు నాగలింగేశ్వర దేవాలయంలో వేములవాడ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ...ఆదేశాల మేరకు దేవాలయంలో కళ్యాణం నిర్వహించారు.

కళ్యాణం ప్రత్యేకత..రాష్ట్రంలోని శైవ క్షేత్రాల్లో కారణాగమము అనుసరించి మహాశివరాత్రి పర్వదినం రోజునే శివకళ్యాణోత్సవాలు నిర్వహిస్తారు. వేములవాడలో మాత్రం స్మార్త వైదిక పద్ధతిని అనుసరించి మహాశివరాత్రి జాతర అనంతరం కామదహనం మరుసటి రోజున పార్వతీ రాజరాజేశ్వరుల వివాహం జరుపుతారు. ఈ శివ కళ్యాణానికి శివపార్వతులుగా పిలువబడే జోగినీలు, హిజ్రాలు, ధారణ చేసుకున్న శివపార్వతులు పెద్ద సంఖ్యలో వేములవాడ కు చేరుకుని శివుడితో పరిణయం ఆడుతారు అదే తరహాలో అనుబంధ దేవాలయమైన రాగినేడు శ్రీ స్వయంభు నాగలింగేశ్వర ఆలయంలో కళ్యాణం జరిపారు.శ్రీ శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ధారణ చేసుకున్న శివపార్వతులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.శివపార్వతులు కళ్యాణ వేదిక ముందు స్త్రీపురుష వయోభేదం లేకుండా త్రిశూలమే భర్తగా భావిస్తు లింగం కాయ తాళిబొట్టుగా పరిగణిస్తు త్రిశూలానికి బాసికం కట్టి లింగం కాయ మెడలో వేసుకుని తమకు తాము అక్షింతలు వేసుకుంటు శివుడితో పెళ్ళి అయినట్లు భావించారు. శ్రీ శివపార్వతుల కళ్యాణం చూసి స్వామివారి ఆశీస్సుల కోసం.. చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 17 అక్షరం న్యూస్:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలానికి చెందిన ఎం. అంజమ్మ, సుల్తాన్ పూర్ గ్రామ శివారులో తన తండ్రికి 10 గుంటల వ్యవసాయ భూమి ఉండని, తన తండ్రి మరణించినందున ఆ భూమిని ధరణి లో తన పేరు పై చేర్చి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఏ.శంకరవ్వ తమ గ్రామంలో ప్రాజెక్టు కింద ముంపుకు గురైందని, ఆడపిల్లల కూలి వేతనం (ఆర్%ఆర్) ప్యాకేజ్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భవీశ్ అగర్వాల్ ట్వీట్.. ఆ రెండు కంపెనీలను ఉద్దేశించేనా?



విద్యుత్ వాహనాల తయారీలోకి కాస్త ఆలస్యంగా అడుగుపెట్టినా.. తనదైన మార్కెటింగ్ వ్యూహంతో దూసుకెళు తోంది ఓలా ఎలక్ట్రిక్.విద్యుత్ వాహన విక్రయాల్లో మార్కెట్లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ధర విషయంలోనూ పెట్రోల్‌తో నడిచే వాహనాలకు పోటీ ఇచ్చేందుకు ఎస్ 1 ఎయిర్ పేరిట తక్కువ ధరలో విద్యుత్ స్కూటర్‌ను ఆ సంస్థ తీసుకొచ్చింది. ఓ విధంగా పెట్రోల్‌తో నడిచే వాహనాలకు తాము ప్రత్యామ్నాయం కావాలని ఆ కంపెనీ ఆశిస్తోంది. పలు సందర్భాల్లో చమురుతో నడిచే వాహనాలకు కాలం చెల్లిందంటూ ఆ కంపెనీ సీఈఓ భవీశ్ అగర్వాల్ పేర్కొన్నారు. తాజాగా ఆయనో ట్వీట్ చేశారు. రెండు ప్రధాన ఆటోమొబైల్ కంపెనీలనుద్దేశించే ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది."విదేశీ కంపెనీలకు చెందిన మోటార్ సైకిళ్లను దేశీయంగా తయారు చేసేందుకు మళ్లీ కొన్ని భారత కంపెనీలు ఎందుకు ముందుకొస్తున్నాయో తనకు అర్థం కావడం లేదు' అంటూ భవీశ్ అగర్వాల్ గురువారం ట్వీట్ చేశారు. ఎలక్ట్రిక్ విద్యుత్ వాహనాల తయారీలో ముందుకెళు తున్నామని, ప్రపంచానికి మేకిన్ ఇండియా విద్యుత్ వాహనాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు. అయితే, భవీశ్ చేసిన ఈ ట్వీట్ హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటోను ఉద్దేశించేనని తెలుస్తోంది. హీరో మోటోకార్ప్ ఇటీవల అమెరికాకు చెందిన హార్లే డేవిడ్‌సన్‌తో కలిసి దేశీయంగా తయారు చేసిన %శ%440 మోటార్ సైకిల్‌ను ఇటీవల రూ.2.29 లక్షలకే విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ బైక్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. మరోవైపు బజాజ్ ఆటో ట్రయంఫ్‌తో కలిసి స్పీడ్ 400ను లాంచ్ చేసింది. దీని ధరను రూ.2.33 లక్షలుగా పేర్కొంది. హార్లే, ట్రయంఫ్.. రెండూ విదేశాలకు చెందిన కంపెనీలే కావడంతో భవీశ్ చేసిన ట్వీట్ వీటి గురించేనని ట్విటర్ యూజర్లు చర్చించుకుంటున్నారు. దీనిపై తమ అభిప్రాయాలను సైతం వెలిబుచ్చారు. 'భవిష్యత్‌లో ఇవే కంపెనీలు అంతర్జాతీయ బ్రాండ్లను కొనుగోలు చేయొచ్చేమో' అంటూ ఓ యూజర్ రాసుకొచ్చాడు. ''ఈవీలదే భవిష్యత్.. అంత మాత్రన పెట్రోల్ ఇంజిన్ల పూర్తిగా కనుమరుగైపోతాయనుకోవడం భ్రమేనని' మరో యూజర్ రాసుకొచ్చారు.

## టాటాల ఐఫోన్ త్వరలోనే.. విస్ట్రన్ కొనుగోలు కొలిక్కి!



దేశంలో కొన్నేళ్లుగా ఐఫోన్ల తయారీ జరుగుతున్నా.. తైవాన్‌కు చెందిన కంపెనీలే చేపడుతున్నాయి. దేశీయ కంపెనీలేవీ తయారు చేయడం లేదన్న వెలితి ఉండేది.కానీ త్వరలో ఆ లోటు తీరనుంది. ప్రముఖ వ్యాపార దిగ్గజం టాటా గ్రూప్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌లోకి దిగనుంది. ఏడాదిగా తైవాన్ సంస్థ విస్ట్రన్ కార్ప్ కొనుగోలుకు టాటాలు జరుపుతున్న చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. ఆగస్టులో ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.తైవాన్ సంస్థ విస్ట్రన్ కార్ప్ దేశీయంగా కర్ణాటకలో ఐఫోన్లను తయారు చేస్తోంది. ఐఫోన్ల తయారీలోకి అడుగుపెట్టాలని నిర్ణయించిన టాటా గ్రూప్.. విస్ట్రన్ కార్ప్‌తో ఏడాదిగా చర్చలు జరిపింది. తొలుత జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చినప్పటికీ.. తర్వాత కొనుగోలుకే టాటా కంపెనీ మొగ్గు చూపినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 600 మిలియన్ డాలర్ల విలువకు విస్ట్రన్ యూనిట్ కొనుగోలు ప్రక్రియ కొలిక్కి వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీలో ఐఫోన్ 14 మోడల్ అసెంబ్లింగ్‌ను చేపడుతున్నారు. సుమారు 10 వేల మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలతో ఐఫోన్ల తయారీని పెంచుకుంటూ వచ్చిన విస్ట్రన్ కార్ప్.. 2023 మార్చి నాటికి 1.8 బిలియన్ డాలర్లు విలువైన ఐఫోన్లను సరఫరా చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది కల్లా శ్రామిక శక్తిని సైతం మూడింతలు చేయాలని విస్ట్రన్ కార్పొరేషన్ పేర్కొంది. కొనుగోలు అనంతరం భారత్ నుంచి విస్ట్రన్ నిష్క్రమణ అనంతరం టాటా గ్రూప్ ఈ హామీలను కొనసాగించనుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తాజా పరిణామం పట్ల టాటా గ్రూప్, విస్ట్రన్, యాపిల్ స్పందించలేదు. దేశీయంగా తయారీని ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను ఇస్తోంది. దీనికి తోడు చైనా నుంచి ఐఫోన్ల ఉత్పత్తిని కొంతమేరయినా తరలించాలని యాపిల్ సైతం నిర్ణయించింది. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌కు ముందుకొచ్చింది. ఇది కార్యరూపం దాలిస్తే ఐఫోన్లను తయారుచేసే తొలి భారత కంపెనీగా టాటా గ్రూప్ నిలవనుంది. ప్రస్తుతం టాటా గ్రూప్ ఉప్పు నుంచి ఐటీ సేవల వరకు వివిధ రంగాల్లో ఉంది. ఐఫోన్ల అసెంబ్లింగ్ ద్వారా కొత్త రంగంలోకి అడుగు పెట్టనుంది.

## 2075 నాటికి అమెరికాను దాటనున్న భారత్




దిల్లీ: సవాళ్లను అధిగమించి భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అడుగులు వేస్తోంది. రానున్న 50 ఏళ్లలో భారత జీడీపీ మరింత వేగంగా వృద్ధి నమోదు చేసే అవకాశముందని ప్రముఖ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది.2075 నాటికి భారత్.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక శక్తి గా అవతరించనుందని పేర్కొంది. అమెరికాను దాటేసి ఈ ఘనత సాధిస్తుందని తెలిపింది. అప్పటికి భారత ఆర్థిక వ్యవస్థ 52.5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని.. చైనా తర్వాతి స్థానంలో ఉంటుందని అంచనా వేసింది.దీనిపై గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్‌కు చెందిన భారత ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి భారత్‌కు కీలక అవకాశాలున్నాయని తెలిపారు. శ్రామిక శక్తిలో భాగస్వామ్యాన్ని పెంచడం, ప్రతిభ కలిగిన యువతకు శిక్షణ, నైపుణ్యాలను కల్పించడంపై భారత్ దృష్టిపెట్టాలన్నారు. "రానున్న రెండు దశాబ్దాల్లో.. భారత్ ఇతర దేశాలపై ఆధారపడటం మరింత తగ్గుతుంది. తయారీ సామర్థ్యాన్ని, మౌలిక సదుపాయాలు, సేవలను పెంచుకోవడంలో భారత గణనీయమైన వృద్ధిని సాధిస్తుంది" అని గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక వెల్లడించింది."సాంకేతికత, సృజనాత్మకతలో భారత్ ఊహించిన దానికంటే అధిక పురోగతి సాధించింది. అయితే, జీడీపీ వృద్ధికి అదొక్కటే సరిపోదు. జీడీపీ వృద్ధిలో మూలధన పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం భారత్ ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుండటమే గాక.. తలసరి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఆర్థిక రంగం వృద్ధి నమోదు చేస్తోంది. ఇవన్నీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి" అని నివేదిక అభిప్రాయపడింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మొక్కలకు వంటింటి బంగారం



పెరటి మొక్కలకు పోషకాలు అందించే వంటింటి వ్యర్థాలను బంగారంతో పోలుస్తారు నిపుణులు. వీటిని తగిన రీతిలో నిల్వచేసి ఎరువులా మార్చగలిగితే సేంద్రియ పద్ధతిలో కూరగాయల పెంపకానికి ఎంచక్కా వినియోగించొచ్చు. వ్యర్థాలు మట్టిని పోషక భరితంగా మారుస్తాయి. వీటిలోనూ రెండు రకాలుంటాయి. రంపపు పొడి, రాలిన ఆకులు, కొమ్మలు, బూడిద బ్రౌన్ వేస్ట్‌కాగా, గడ్డి మొక్కలు, పండ్ల తొక్కలు, కాఫీ పొడి, కూరగాయల వ్యర్థాలు వంటివి గ్రీన్ వేస్ట్. ఈ రెండు రకాల వ్యర్థాలను నీరు, పేడ, మట్టితో కలిపి సరైన రీతిలో నిల్వ చేస్తే వీటిలోని బ్యాక్టీరియా, ఫంగై, మైక్రో ఆర్గానిజమ్స్ వంటి వన్నీ కలిసి సేంద్రియ ఎరువును తయారు చేస్తాయి. గింజల తొక్కలు, కూరగాయల తొక్కలు, టీబ్యాగులు, ఆకులు, కాగితాలు లేదా కార్డ్‌బోర్డు, చనిపోయిన మొక్కల వ్యర్థాలు, మిగిలిన ఆహారాన్ని మాత్రమే ఎరువు తయారీకి ఉపయోగించాలి. అలా కాక మిగిలిన మాంసాహారం, చేపముళ్లు, పాల ఉత్పత్తులు, నూనెలు వంటివి వేస్తే మొక్కలకు హాని చేస్తాయి.రెండు రకాలుగా..ముందుగా తడి, పొడిని వేరుచేయాలి. కూరగాయలు, పండ్ల తొక్కలు, కోడిగుడ్ల పెంకులు, మిగిలిన ఆహారం, వడలిన పువ్వులు వంటివన్నీ తడిచెత్త. రాలి ఎండిన ఆకులు, పాత కాగి తాలు, కొమ్మలు, ఎండిన మొక్కలు, బూడిద, కోకోపీట్ వంటివన్నీ పొడి చెత్త. ఎరువు తయారీకి ఇండోర్ లేదా పెరట్లో ఓ ప్రాంతాన్ని ఎంపిక చేసుకోండి. ఇండోర్ అయితే మట్టి లేదా ప్లాస్టిక్ తొట్టె తీసుకొని దాని అడుగున రంధ్రాన్ని పొడి ఆకులతో కప్పేయాలి. తర్వాత కొంత మట్టిని ఒక పొరగా వేసి దానిపై తడి, పొడి వ్యర్థాలను పొరలు పొరలుగా వేస్తూ నీటిని చల్లాలి. తొట్టె నిండాక పైన మ ట్టి కప్పాలి. ఆరుబయటైతే ముందుగా పొడిగా, నీడగా ఉండే ప్రాంతాన్ని ఎంచు కొని గొయ్యి తీసి వ్యర్థాలు వేసి మట్టితో మూసేయాలి. ఈ ప్రాంతానికి చెమ్మ అందుతూ ఉంటే చాలు. మూడు నాలుగు వారాల్లోపు సేంద్రియ ఎరువు తయా రవుతుంది. దీన్ని మొక్కలకు అందిస్తే ఆరోగ్యంగా ఎదుగుతాయి. పెరట్లోనే కూరగాయలను

## శరీరాన్ని డీటాక్స్



సంక్రాంతికి స్వీటు, హాటు అని తేడా లేకుండా.. వివిధ రకాల స్పెషల్ వంటకాలు టేస్ట్ చేసే ఉంటారు కదూ..! ఇలాంటి విందు భోజనం ఆరగించేటప్పుడు బాగానే ఉంటుంది..కానీ అమితంగా లాగిస్తే మాత్రం అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఎదుర్కోక తప్పదు. ఏదేమైనా ఇలాంటి ప్రత్యేక వంటకాల ద్వారా ఎంతో కొంత మొత్తంలో కొవ్వులు, చక్కెరలు వంటివి మన శరీరంలోకి చేరిపోతాయి. నిజానికి ఇవి మన శరీరానికి మంచి కంటే చెడే ఎక్కువ చేస్తాయి. కాబట్టి మన శరీరంలో చేరిన ఇలాంటి విషతుల్యాలను తొలగించుకొని తిరిగి సాధారణ ఆహార నియమాలకు అలవాటు పడాలంటే కొన్ని చిట్కాలు పాటించక తప్పదంటున్నారు నిపుణులు.

**మరుసటి రోజే..!**

సంక్రాంతి లాంటి పండగలు, ప్రత్యేక సందర్భాల్లో స్వీట్స్ ఎక్కువగా లాగిస్తుంటాం. తద్వారా ఆ మరుసటి రోజు కూడా వాటి పైకే మనసు లాగుతుంది. అలాగని మళ్లీ అవే తింటే లేనిపోని అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలాంటి కోరికల్ని తగ్గించుకోవాలంటే సీజనల్ పండ్లు తీసుకోవాలి. ఇవీ నోటికి తియ్యదనాన్ని అందిస్తాయి. ఇక చక్కెర తినాలనిపిస్తే దానికి బదులుగా కొద్దిగా దాల్చిన చెక్క ముక్క లేదంటే జాజికాయ నోట్లో వేసుకుంటే మనసు సంతృప్తి పడుతుంది.. ఆరోగ్యమూ మన సొంతమవుతుంది. బంధువులిళ్లకు వెళ్లినప్పుడు కాదనలేక కాఫీ, టీలు ఎక్కువగా తాగేస్తుంటాం. వాటి ద్వారా చేరిన కెఫీన్‌ని బయటికి పంపించేయాలంటే నిమ్మరసం కలిపిన నీళ్లు, కొబ్బరి నీళ్లు, సూప్స్, గంజి.. వంటివి చక్కటి ఎంపిక. శరీరంలోని విషతుల్యాలను తొలగించడానికి వ్యాయామమూ సహకరిస్తుంది. కాబట్టి రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం మంచిది. తద్వారా శరీరంలోని మలినాలు చెమట రూపంలో బయటికి వెళ్లిపోతాయి. అలాగే ఆరోగ్యమూ సొంతమవుతుంది. మనం ఉదయాన్నే తీసుకునే అల్పాహారం ఆ రోజుకంతటికీ కావాల్సిన శక్తిని మన శరీరానికి అందిస్తుంది.. మనల్ని మరింత ఉత్సాహంగా మారుస్తుంది. అలాగని పండక్కి చేసిన స్వీట్స్, పిండి వంటలు మళ్లీ తింటానంటే కుదరదు. వాటికి బదులుగా పోహా, ఉప్మా, ఇడ్లీ, దోసె.. వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలే తీసుకోవాలి. అంతేకాదు.. అల్పాహారం మానేయడం కూడా అస్సలు మంచిది కాదు.. ఎందుకంటే అలా చేస్తే మరింత ఆకలేసి ఏది పడితే అది తినేస్తాం.. దీనివల్ల బరువు పెరిగే అవకాశం కూడా ఉంది. ప్రత్యేక సందర్భాల్లో లేట్ నైట్ డిన్నర్స్ మామూలే. అలాగని రోజూ ఆలస్యంగానే తింటామంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి పడుకోవడానికి రెండు గంటల ముందే భోంచేసేయాలి. అది కూడా తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలతోనే! ఇలా చేయడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడకుండా ఉంటుంది.. అంతేకాదు.. రక్తంలో చక్కెర స్థాయులు కూడా అదుపులో ఉంటాయి. గబగబా తినేయడం కాకుండా నెమ్మదిగా, ఆహారాన్ని బాగా నమిలి తినాలి. అప్పుడే వాటి రుచిని ఆస్వాదించడంతో పాటు ఎక్కువసేపు ఆకలేయకుండా కూడా ఉంటుంది.



## అల్లంతో మృదు ముంజేతుల

వేళ్లకు ఉంగరాలు, నఖ సౌందర్యానికి రంగులు వేసినంత మాత్రాన చేతికి అందం రాదు. ముంజేతులు మెరుపు లీనితేనే.. మిగతావన్నీ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.వంటింటి పదార్థాలతోనే ముంజే తులను తళుక్కుమనేలా చేసుకోవచ్చంటున్నారు చర్మ సౌందర్య నిపుణులు.విటమిన్ ఈ..చర్మంపై పేరుకొన్న మృత కణా లను తొలగించడానికి విటమిన్ ఈ మసాజ్ మంచి ప్రయోజ నాన్నిస్తుంది. రెండు చెంచాల బ్రౌన్ షుగర్‌కు అయిదారు చుక్కల విటమిన్ ఈ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని రాసి 2, 3 నిమిషాలు స్క్రబ్ చేసి కడిగితే చాలు. చర్మం కాంతులీనుతుంది. చక్కెరతో..చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె కలిపిన మిశ్రమానికి పావు కప్పు చొప్పున చక్కెర, సీసాల్ట్, అయిదారు చుక్కల నిమ్మరసం వేయాలి. మరోసారి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మూడునాలుగు నిమిషాల తర్వాత శుభ్రం చేయాలి. పొడారి, నల్లబడిన చర్మం మృదువుగా, మెరిసేలా మారుతుంది.

కాఫీపొడితో..చర్మాన్ని పూర్వపుస్థితికి తీసుకొచ్చి మెరిసేలా కాఫీపొడి చేయగలదు. మూడు చెంచాల కాఫీ పొడి, రెండు చెంచాల కొబ్బరినూనె, చెంచా చక్కెర కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మృదువుగా రుద్దాలి. ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగితేచాలు.చేతుల చర్మంపై చేరే మురికిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే ముంజేతులు, వేళ్ల కణుపుల వద్ద నలుపు దనంతోపాటు పొడిబారినట్లు మారుతుంది. ఈ మురికిని స్క్రబ్బింగ్‌తో పోగొట్టొచ్చు.

దీని కోసం... కప్పు ఎప్సమ్ సాల్ట్‌లో కప్పు ఆలివ్ లేదా గ్రేప్ సీడ్ ఆయిల్‌ను కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా స్క్రబ్ చేసి కడిగితే చాలు. చర్మమంతా మృదువుగా, మెరుపులీనుతుంది.

అల్లంతో..100 గ్రాముల అల్లంను చెంచా కొబ్బరినూనె కలిపిన పావుకప్పు నీటిలో వేసి బా గా మరిగించి చల్లా ర్చి వడకట్టాలి. నీటిలో నాన బెట్టి మిక్సీలో వేసిన 3,4 బాదం పప్పుల మిశ్రమాన్ని ముందుగా వడకట్టి ఉంచిన అల్లం నీటికి కలపాలి. ఇందులో చెంచా చక్కెరవేసి ముంజేతులకు రాసి స్క్రబ్ చేసి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

•ఘనంగా జరిగిన చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల

•పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




చొప్పదండి/ కరీంనగర్, మార్చి 17 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రదానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని బాగా చదివి మంచి మార్కులు సాధించాలి అన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకునివాటికి అనుగుణంగా కృషి చేస్తూ వారు కోరుకున్న రంగంలో ఉన్నత స్థానంలో వుండాలన్నారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి అడ్డదారులు లేవని, విద్యార్థులు స్వయంకృషి పైనే ఆదారపడాలని,ఇతరులకు మార్గదర్శకంగా వుండాలని అన్నారు.మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని, అలాగే పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,శ్రీధర్ రెడ్డి,జలీల్,పద్మ, పుష్ప,లత,సత్యనారాయణ,శారద, షరీఫ్ పాషా,సుదారాణి,వీరేందర్,శారద,సమత,కృష్ణ, లక్ష్మి లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్తులు మంచి మార్కులు సాధించి జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాక్షించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమంలు అందరినీ అలరించాయి.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి ......

**గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని ఖమ్మం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ గిరిజన యువత https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కలెక్టరేట్ లోని ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సామాజిక తనిఖీపై ప్రజా వేదిక



ఓదెల/ పెద్దపల్లి మార్చి 17(అక్షరం న్యూస్) ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద 15 విడత సామాజిక తనకి ప్రజా వేదిక నిర్వహించారు ఈ సందర్భంగా 2023 24 సంబంధించిన ఉపాధి హామీ పథకం కింద 22 గ్రామాలకు గాను ఈజీఎస్ నిధులు 32 కోట్ల 84 లక్షల 767 రూపాయల గల అభివృద్ధి కార్యక్రమాలపై అదేవిధంగా పిఆర్ నిధులు 22 కోట్ల 95 లక్షల 821 రూపాయలు తో 22 గ్రామాలలో ఉపాధి ద్వారా చేపట్టిన పనులపై వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు 10 బృందాలతో డిఆర్డిఏలు ఎస్ఆర్పీలు విఎస్లు గ్రామాలలో పనులు తనిఖీ చేశారు పనుల్లో అవకతవకలు గుర్తించి. 2200 రికవరీ చేసినట్లు తెలిపారు

సోమవారం మండల పరిషత్ ఆవరణంలో 15వ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం జిల్లా డి ఆర్ డి ఏ అధికారి కాలిందని ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించారు. గ్రామాలలో సోషల్ ఆడిట్ నిర్వహించగా. మడక గ్రామంలో 775 రూపాయలు గూడెం గ్రామంలో 826 రూపాయలు. జీలకుంట గ్రామంలో 134.రూపాయలు కొమిర గ్రామంలో 405 రూపాయలు రికవరీ చేసినట్టు తెలిపారు ఈ సందర్భంగా డిఆర్డిఓ కాలిందని మాట్లాడుతూ నిర్వహించిన వివిధ పనుల గురించి చర్చించారు ఈ సంవత్సరం 2200 నగదు రికవరీ గుర్తించినట్లు తెలిపారు డి ఆర్ డి ఓ కాలిందిని మండల్ ప్రత్యేక అధికారి రంగారెడ్డి ఏఈఓ కొమురయ్య శరత్ కుమార్ ఎంపీడీవో టీ తిరుపతి ఎస్ఆర్ పి దేవేందర్ ఎంపీ ఓ మహమ్మద్ పాషా ఈసీ శ్వేత టి ఏ జనార్ధన్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ....

అదనపు కలెక్టర్ లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.లిఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూలి ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బి. ఆదెమ్మ గ్రామంలో సర్వే నెంబర్ 231 లో ఎకరం 3 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉన్న భూమికి, తన ఆడపడుచు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా పాసు బుక్కు తీసుకున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం దొరన్ననగర్ కు చెందిన జి. నరేష్ తన భార్య కు సెప్టెంబర్ నెలలో ప్రెగ్నెన్సీ కన్ ఫార్మ్ అయిందని, మా మధ్య కొన్ని గొడవలు జరుగడం వల్ల తన అనుమతి లేకుండా 5 నెలల గర్భవతికి వారి కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలానికి చెందిన కే. సత్యవేణి బిఎస్సీ బి.ఎడ్ చేసానని తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చని, తనకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన ఎస్.కే. హసీన బ్లాక్ నెంబర్ 30 ఎఫ్ 2 లో నివాసం ఉంటున్నానని, ఇంటిలో షాట్ సర్క్యూట్ జరిగిందని, ఇల్లు మొత్తం బూడిద అయిందని, తనకు పరిహారం అందించి సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం వినతి ..

•జిల్లా జర్నలిస్టులకు రేషన్ కార్డులు ఇవ్వాలని

•టి డబ్ల్యు జెఎఫ్ ఆధ్వర్యంలో

•అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కు వినతి....

•రేషన్ కార్డులపై స్పెషల్ డ్రైవ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రేషన్ కార్డులు లేని జిల్లా జర్నలిస్టులకు రేషన్ కార్డులు అందించేందుకు టి డబ్ల్యు జెఎఫ్ శ్రీకారం. చుట్టింది.. టి డబ్ల్యు జెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతనఐడిఓసి భవనంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి సోమవారం

వినతి పత్రం సమర్పించారు.వార్తల సేకరణ అంశంలో విధుల్లో బిజీగా ఉంటూ తమ కుటుంబాన్ని కుటుంబ సభ్యులను కూడా పట్టించుకోకుండా వార్తల సేకరణ లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రేషన్ కార్డులు లేకపోవడంతో టీ డబ్ల్యూజేఎఫ్ దృష్టిసారించి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. కొంతమంది జర్నలిస్టులకు వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లు చిన్న పిల్లల పేర్లు నమోదులో అంశంలో కూడా రేషన్ కార్డులో నమోదు కాకపోవడంతో ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. ఈసందర్భంగా టి డబ్ల్యు జెఎఫ్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కు చేతులు జోడించి సంస్కారంతో నమస్కరించి వేడుకున్నారు.. రేషన్ కార్డు లేని జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యతగా కొత్త రేషన్ కార్డులు తక్షణమే ఇచ్చేలా చూడగలరని మనవి చేసిందిటి డబ్ల్యు జెఎఫ్.. అనేకమంది జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కావడంతో వారి ఆర్థిక స్థితిగతులు ఏమాత్రం ఆశాజనకంగా లేవని, . ఏ పథకానికైనా రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నారని, జర్నలిస్టుల దీనావస్థలను దృష్టిలో పెట్టుకొని వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాల్సిందిగా దండం పెట్టి విజ్ఞప్తి చేశారు..స్పందించిన అడిషనల్ కలెక్టర్.. జర్నలిస్ట్ లు మీ సేవ లో దరఖాస్తు చేసుకుని జాబితా అందిస్తే వెంటనే ఆమోదిస్తామని చెప్పారు. అక్కడే ఉన్న సివిల్ సప్లయ్స్ డి ఎస్ ఓ ను పిలిచి త్వరగా జర్నలిస్టులకు రేషన్ కార్డు ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హత కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం టీ డబ్ల్యూ జేఎఫ్ అహర్నిశలు కృషి చేస్తుందని నేతలు అన్నారు.. స్పందించిన ఆధనం కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఉన్న సివిల్ సప్లయ్స్ డీ ఎస్ ఓ ను పిలిచి జర్నలిస్టుల రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వ సాగర్, కూరాకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా సీతారాం దూళిపాళ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 17/ అక్షరం న్యూస్

మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ ప్రధాన ఎజెండా అని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉండి పనిచేస్తున్నామని ఈ మేరకు గుడ్ మార్నింగ్ మణికొండ పేరుతో ప్రతి కాలనీ, అపార్ట్మెంట్ వద్ద ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను తెలుసుకున్న వారు మున్సిపల్ కమిషనర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీతారాం ధూళిపాల మాట్లాడుతూ.. అంబేద్కర్ భవనం కట్టకుండా అవమానపరుస్తున్న అధికారులు, స్మశాన వాటికకు దారి వేయని మణికొండ మునిసిపాలిటీ, రెడీ మిక్స్ ప్లాంట్ వల్ల చెడిన రోడ్డును కొత్తగా వేయాలనీ డిమాండ్, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి, చెప్పా పెట్టకుండా పెంచిన ప్రాపర్టీ టాక్స్ ను తగ్గించాలి, మారుతి నగర్ రోడ్డు ఆక్రమణను అరికట్టాలి, నెమలి నగర్ లో కమ్యూనిటీ హాలు కట్టాలి, శానిటేషన్ సిబ్బందికి 15 రోజుల సెలవు ఇవ్వాలి, వీధి కుక్కలకు షెల్టర్ హోమ్ కట్టాలి, పెంటయ్య నగర్, వినాయక్ నగర్, సాయి గౌతమ్ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఎంప్లాయీస్ కాలనీలతో పాటు దాదాపు మణికొండ మొత్తంగా రోడ్లు కడు దీనస్థితిలో చెత్తా చెదారంతో నిండి, ఎగుడు, దిగుడు గుంతల మయంగా ఉన్న వాటిని బాగుచేయాలి, డ్రైనేజీ పొంగి పొర్లుతూ దుర్గంధంతో పాటు దోమల నివారణపై చర్యలు చేపట్టాలి, అన్యాక్రాంతమై మిగిలిన కొద్ది పాటి ముస్కీమ్ చెరువు అపరిశుభ్రతను తొలగించాలి, దోమల బెడద తగ్గించాలని డిమాండ్ చేశారు. అన్ని సమస్యలను పరిష్కరించాలని లేదంటే పార్టీ తరఫున పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధనరాజ్, మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, దిలీప్, రాజేంద్ర ప్రసాద్, కిరణ్ యాలాల, జై, ధర్మపురి సుమనళిని, భాను చందర్, రాఘవ రెడ్డి, బొడ్డు శ్రీధర్, కృపాకర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మధ్య గేటు వద్ద అండర్ పాస్‌కు రైల్వే మంత్రి హామి..



**ఎంపీ రవిచంద్ర వినతికి సానుకూల స్పందన.**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ :ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ లభించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణ ప్రాంతాల కలయిక తదితర అంశాలపై ఆయన రైల్వే మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం పై సాధ్యాసాధ్యలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. ఖమ్మం మధ్య గేటు సమస్య పై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రైల్వే శాఖ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగు నెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్థంబించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు వేగం పెంచి. తక్షణమే మధ్య గేటు ను వినియోగంలోకి తేవాలని కోరారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అక్కడ ఆర్వోబీ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ లో రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# కన్నెగంటి "భుజం మీద భూమి" పుస్తకావిష్కరణ..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

ప్రముఖకవి, వాగ్గేయకారుడు, కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలు వారిని కవితా సంపుటి "భుజం మీద భూమి" పుస్తకాన్ని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. న్యూవిజన్ కాలేజ్ లో జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహిత్య విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ... కన్నెగంటి "భుజం మీద భూమి" పుస్తకంలోని అంశాలు, హృదయంలో దాగి ఉన్న భావాన్ని, సాహిత్యాన్ని చాలా చక్కగా అర్థవంతంగా సభికులకు అర్థమయ్యే విధంగా వివరించారు. కవిలో దాగి ఉన్న దళిత సాహిత్యాన్ని, వామపక్ష భావజాలాన్ని, సాహిత్య స్వరూపాన్ని, కళ్లకు కట్టే విధంగా ఆద్యాంతం సభికులకు ఆనందింపజేసే విధంగా పాటల ద్వారా మాటల ద్వారా రంజింపజేశారు. కవి ఐనాల సైదులు "భుజం మీద భూమి" పుస్తకాన్ని సూక్ష్మంగా కవిలో దాగి ఉన్న సాహిత్యాన్ని నేటితరం యువతీ యువకులకు సాహిత్య ప్రేమికులకు అర్థం పట్టే విధంగా చాలా చక్కగా వివరించారు.

ఈ పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య జన్మస్థలం అయినా లాలాపురం ప్రముఖ సిపిఎం జిల్లా నాయకులు సంక్రాతి మధుసూదన్ రావుకి అంకితమిచ్చారు.

ఈ పుస్తకాన్ని వారి కుమారుడు సంక్రాంతి రవికుమార్ కు అందజేశారు.

సభాధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఇప్పటివరకు గాయకుడిగా, గేయ రచయితగా, కవిగా ఉన్న కన్నెగంటి నేటి నుండి బుక్కు రూపంలో బుక్ అయిపోయాడని చమత్కరించారు.

కవి కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ... తాను చదువుకునే రోజులలో ప్రధానంగా బువ్వకోసం స్కూల్ కి వెళ్లానన్నారు. ఇక్కడ నుండి నా ప్రయాణం ఉస్మానియా యూనివర్సిటీ వరకు వెళ్లి నేడు అప్పల నరసింహాపురం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నానంటే దానికి కారణం నా తల్లిదండ్రులేనన్నారు. నా చదువు విషయంలో ఎన్నో త్యాగాలు చేసారని, అందులో నా తమ్ముడు శ్రీను సగభాగమై అటు కుటుంబానికి ఇటు నాకు కొండంత అండై నా ఎదుగుదలకు వారు తోడ్పాటు అందించారన్నారు. తన అర్థాంగి అరుణ కుమారి అటు కుటుంబాన్ని, పిల్లల్ని, నన్ను నా సాహిత్యంలో సగభాగమైందన్నారు. తాను చదువుకునే సమయంలో ఊరిలో అదేవిధంగా సమాజంలో ఉన్న కులవివక్ష నన్ను కృంగదీసిందన్నారు. అయినప్పటికీ చదివే అన్నిటికీ పరిష్కారం మార్గంగా భావించి నా స్నేహితులు (లాలాపురం) సహకారంతోనే ముందడుగు వేస్తూ... ఆ మార్గంలో ఆ రోజుల్లో సమాజాన్ని పట్టిపీడిస్తున్న సారా వలన అనేకమంది జీవితాలు నా కళ్ళముందే కనుమరిగాయి. ఆ సందర్భంలో నేను రాసిన "ఆక్కో సారాయి చుక్క" పాటతో నేను ఈ ప్రపంచానికి పరిచయం అవ్వడం జరిగిందన్నారు. అక్కడ నుండి నా ప్రయాణం సినారె రాసిన గజల్స్ ద్వారా నేను పనిచేసిన అశ్వరావుపేట, ముదిగొండ చెరువు మాదారం జిల్లా పరిషత్ హై స్కూల్ లలో సాహిత్య%శీ% మీద ప్రేమతో పిల్లలచే అనేక రచనలు వారిచేత రాయించనన్నారు. వారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు పొందారని వారిని సాహిత్యంలో నాకంటే ఎక్కువగా తయారు చేయడంలో తాను కృత నిశ్చయుడైనానని అన్నారు. నన్ను సన్మార్గంలో నడిపించిన సంక్రాంతి మధుసూదన్ రావుకి అంకితం ఇవ్వడం చాలా గర్వంగా ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి తెలంగాణ, గవర్నమెంట్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి, లాలాపురం సిపిఎం పార్టీ నాయకులు చింతనిప్పు చలపతిరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ఖమ్మం జిల్లా తెలుగు సాహిత్య తెలుగు రచయితలు కొమ్మవరపు, గద్దపాటి శ్రీనివాసరావు, శేషగిరి పోతగాని, దేవయ్య, సునంద, అరుణకుమారి, కొండ్రు బ్రహ్మం, సంక్రాంతి చంద్రశేఖర్, రవికుమార్ ఉత్తంకుమార్, రమేష్, మాజీ సర్పంచి సంక్రాంతి చంద్రశేఖర్, చింతనిప్పు కృష్ణారావు, రామారావు, జానీ, పాషా, దామోదర్ గట్టి గుండె వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు !




మార్చి 17 (అక్షరంన్యూస్)

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యాను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను

ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలి ..

**డాక్టర్ తడికమళ్ళ శేఖర్ డిమాండ్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (అక్షరంన్యూస్)

మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణాలో ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1,2,3 అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల ఖమ్మం ఎదురుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో సోమవారం పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తడికమళ్ళ శేఖర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ లలో మాదిగ లకు గత 50 ఏళ్ళ నుండి అన్యాయం జరుగుతుందని ఈ అంశాన్ని 1965 లోనే బిఎన్ లోకూర్ కమిషన్ నివేదిక లో పేర్కొన్నారని తెలిపారు. తర్వాత రాష్ట్ర స్థాయిలో వేసిన జస్టిస్ రామచంద్రరావు, జాతీయ స్థాయిలో వేసిన ఉషా మెహ్రా కమీషన్లు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించాయి. మంద కృష్ణమాదిగ 30 ఏళ్ళుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఎత్తిన జెండా దించకుండా వర్గీకరణను సాధించారని గుర్తుచేశారు. నేడు వర్గీకరణ ఫలాలు అందుకునే సమయం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు అన్ని ఉద్యోగ నియామకాలు నిలిపివేసి చట్టం చేసిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగ నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షలో డాక్టర్ మోదుగు శ్యామ్ బాబు, డాక్టర్ నూకపొంగు రవిబాబు, డాక్టర్ పేరెల్లి కోటి, డాక్టర్ అద్దంకి తిలక్, పీజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏటా గడ్డు పరిస్థితులే

**పంటలు పండించినా దక్కని ధరలు**

**పసుపు రైతులను పట్టించుకోని పాలకులు**

నిజామాబాద్,మార్చి17( (అక్షరంన్యూస్)

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాక పోతుందన్న అతి ధీమాతో పంటలను సాగు చేస్తున్న రైతన్నలను అతివృష్టి, అనావృష్టి, చీడపీడల బెడద, మద్దతుధర కరువై గోస పడుతున్నారు. ప్రస్తుతం పసుపు ధరలు రైతులను దెబ్బతీసాయి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా పెద్దగా లాభం లేదని రైతులే వాపోతున్నారు. దీనిపై అధ్యయనం చేయల్సి ఉంది. పసుపు రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయం తప్ప మరే ఇతర రంగంలోనూ పరిజ్ఞానం లేకపోవడంతో గత్యంతరం లేక సాగు పనులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా లక్షా 42వేల మంది రైతులు ఉన్నారు. మొత్తం 5లక్షల 75వేల ఎకరా ల సాగుభూమి అందుబాటులో ఉంది. మరో లక్షా ఎకరాల వరకు పోడు భూమి ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే పండించడంతో.. యాసంగిలో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకా లు అన్నదాతకు అండగా నిలుస్తున్నా.. బిందుసేద్యం, చిన్న నీటి పథకాలపై నిం దూ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియం త్రణ లేకపోవడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతన్నలు కుదేలవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. కొనుగోళ్లకు కొర్రీలే..పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. కొద్ది మొత్తంలో పంటలు కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట కొనుగోళ్లలోనూ తేమశాతం పేరిట కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కంది పంట కొనుగోళ్లలోనూ అధికారులు ఇదే తీరును ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుధర కంటే బయట మార్కెట్‌లోనే ధర ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం వివిధ రకాలుగా కోతలు పెట్టి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతుల కష్టమంతా దళారుల పాలే అవుతోందని అన్నదాతలు వాపోతున్నారు. పాలకులు మారినా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. ప్రతియేటా పంట దిగుబడులు చేతికొచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిగుబడి రాక కొందరు అప్పుల భారం పెరిగిపోవడంతో, మరికొందరు బెంగపెట్టుకొని ఉసురు తీసుకుంటున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిసాన్‌సెల్‌ను ప్రారంభించినా.. ప్రస్తుతం మున్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపి స్తోంది. రైతులు ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తు న్నారు. నీటి ఆధారంగా పండించే వరి పంట జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాల లోపే ఉందంటే నీటి వసతి ఏ మేరకు ఉందో తెలు స్తూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 75వేల ఎకరాల సాగుభూమి ఉండగా.. కేవలం 2లక్షల 40వేల ఎకరాలకు మాత్రమే చెరువులు, బావులు, బోరుబావులు, కుంటలు, కాల్వలు, ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి అందుతోంది. మిగితా ఎకరాలలో వర్షాధారం ద్వారానే పంటలు పండించాల్సి వస్తుంది. జిల్లాలో ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో సగం ఆయకట్టుకే నీరందించే పరిస్థితి ఏర్పడింది. గత కొన్నేళ్లుగా పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న కోర్టా-చనకా బ్యారేజీకి నిధుల కటకటతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. అలాగే ఇప్పటికీ కుప్టి ప్రాజెక్టు పునాదులు కూడా పడడం లేదు. ఇదిగో.. అదిగో అంటూ నేతలు ఊరిస్తూ వస్తున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వం ఒకపక్క రైతు ఆత్మహత్యలను నివారించామ ని చెబుతున్నా.. జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. సరైన పంట దిగుబడులు రాక కొందరు, చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు ఉసురు తీసుకుంటూనే ఉన్నారు. అరకొరగా బీమా సొమ్మును అం దిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందే తప్ప, రైతు ఆత్మహత్యల నివారణకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు.

## అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో..

**పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి**




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళ్తున్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ట్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.

## సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక



బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



# చిత్రోదయం

# నిరాశలో నిధి అగర్వాల్

**నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా**

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి – ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.





# వార్2 సినిమా రిలీజ్ డేట్ కన్ఫమ్

**ఆగస్టు 14న రిలీజ్ చేస్తామని సినీవర్గాల వెల్లడి**

ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ పులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.



# ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ

**పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్**

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తు పట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.



# క్రీడోదయం

## నన్ను మాజీ భార్య అని పిలవచ్చు : సైరా



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఇటీవల ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నారు. విడాకులు, ఆ తర్వాత ఛావా సినిమాకి అందించిన సంగీతం, అనంతరం అనారోగ్యం విషయాలతో హాట్ టాపిక్ అయ్యారు. అయితే కొద్ది రోజుల క్రితం తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ఏఆర్ రెహమాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారంతో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాక కూడా వీరు విడిపోవడం ఏంటని చాలా మంది ముచ్చటించుకున్నారు. అయితే తన భార్య నుండి రెహమాన్ విడిపోవడానికి కారణం ఆయన సంగీత బృందంలో బాసిస్ట్ గా ఉన్న మోహిని డే అనే అమ్మాయి అంటూ జోరుగా ప్రచారాలు జరిగాయి. ఈ నేపథ్యంలో, రెహమాన్ భార్య సైరా భాను స్పందించి రెహమాన్ బంగారం లాంటి వ్యక్తి అని, ఆయననేమీ అనొద్దని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని నెలలుగా తాను ఆరోగ్యంగా లేనని, అందుకే రెహమాన్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఇక తాజాగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అస్వస్థతకు గురి కావడంతో, ఆయనని చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరి, చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారు. అయితే రెహమాన్ ఆసుపత్రికి వెళ్లాడని తెలుసుకున్న ఆయన భార్య సైరా భాను స్టేట్‌మెంట్ విడుదల చేసింది. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ఛాతి నొప్పి కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారని తెలిసింది. అల్లా దయతో ఆయన ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారని తెలిసి సంతోషిస్తున్నాను అని పేర్కొంది. అయితే కొందరు నన్ను రెహమాన్ మాజీ భార్య అంటున్నారు. అలా పిలవొద్దని సైరా బాను కోరారు. రెహమాన్, తాను ఇంకా విడిపోలేదని, భార్యాభర్తలుగానే ఉన్నామని వెల్లడించారు. తాము అధికారికంగా విడాకులు తీసుకోలేదు. ఇప్పటికీ భార్యాభర్తలుగానే కొనసాగుతున్నాము. గత రెండు సంవత్సరాలుగా తాను ఆరోగ్యంగా లేనందున ఆయనకు ఎక్కువ ఒత్తిడి కలిగించకూడదనే ఉద్దేశంతో దూరంగా ఉన్నట్టు చెప్పుకొచ్చింది.

## పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.

## ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

**పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు**

**బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై**

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారధులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ -డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జజేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు.



ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కన్నుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్నప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.

## క్లాసెన్, నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు

- **ఇద్దరు భారీ సిక్స్ లు బాదుతారు**
- **స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్**

గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం. చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు."నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లెసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు.పంజాబ్ కింగ్స్ ఈ సీజన్ లో తన తొలి మ్యాచ్ ను మార్చి 25న అహ్మదాబాద్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.

## లక్నోకు ఆడనున్న శార్దూల్

**గాయాలతో బాధపడుతున్న లక్నో కీలక ఆటగాళ్లు**

భారత ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్.. మళ్లీ ఐపీఎల్లో కనిపించే సూచనలు ఉన్నాయి. తాజాగా తను లక్నో సూపర్ జెయింట్స్ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి గతేడాది మెగా వేలంలో శార్దూల్ ను ఎవరూ కొనుగోలు చేయలేదు. దీంతో అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే తాజాగా లక్నోకి చెందిన వివిధ ఆటగాళు గాయాలతో బాధపడుతుండటంతో శార్దూల్ ను లక్నో తీసుకుందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను స్వయంగా ఆ జట్టు సోషల్ మీడియా హేండిల్లో షేర్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అంతకుముందు తను లక్నో ఆటగాళ్లతో కలిసి హోలీ వేడుకను కూడా పూర్తి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తను లక్నో తరపున ఆడనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి దీనికి సంబంధించిన అప్డేట్ ను అధికారికంగా లక్నో ప్రకటించలేదు. ఎవరినైనా ప్లేయర్లను తీసుకుంటే కచ్చితంగా బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఐపీఎల్లో శార్దూల్ కు అపార అనుభవం ఉంది. మేటీ జట్ల తరపున తను ప్రాతినిథ్యం వహించాడు. చెన్నై సూపర్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ (ప్రస్తుతం మనుగడలో లేదు) తరపున ఆడాడు. ఇక గత సీజన్ లో సీఎస్కే తరపున శార్దూల్ ఘోరంగా విఫలమయ్యాడు. 9 మ్యాచ్ ల్లో ఐదు వికెట్లు తీసి, కేవలం 21 పరుగులే చేశాడు. దీంతో మెగా వేలానికి ముందు తనను రిలీజ్ చేశారు. ఆ తర్వాత నవంబర్ లో జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రెండ్రోజులపాటు తను వేలంలోకి వచ్చినా, ఏ జట్టూ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. గతంలో ఆర్పీఎస్ కు ఆడిన అనుభవం ఉండటం, ఆ జట్టు రద్దయినా, సదరు యాజమాన్యానికి చెందిన మరో టీమ్ లక్నో రూపంలో అందుబాటులో ఉండటంతో శార్దూల్ కు మళ్లీ రీ ఎంట్రీకి దారి దొరికింది. ఇక ఐపీఎల్ వేలంలో అన్ సోల్డుగా మిగలడంతో దేశవాళీ క్రికెట్లో ఆడటంపై తను ఫోకస్ పెట్టాడు. ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 24 సగటుతో 15 వికెట్లు తీశాడు. అలాగే రంజీ ట్రోఫీలో 35 వికెట్లతో సత్తా చాటాడు. రంజీలో అతని సగటు 22 కావడం విశేషం. అలాగే బ్యాటింగ్ లో విశేషంగా రాణించాడు. ఇక లక్నో జట్టులో మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్ తదితర పేసర్లు గాయాల బారిన పడటంతో వాళ్ల స్థానంలో శార్దూల్ ను లక్నో తీసుకునే అవకాశముంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది. లక్నో తన తొలి మ్యాచ్ ను ఈనెల 24న విశాఖపట్నంలో ఆడనుంది. ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో అమీతుమీ తేల్చుకోనుంది.



## భారీ అంచనాలతో బరిలోకి ఎస్ఆర్‌హెచ్

**షమి, జంపాతో మరింత పటిష్టంగా జట్టు**

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. దాదాపు రెండు నెలలు సాగే ఈ మెగా టోర్నీలో సమూల మార్పులతో 10 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. మెగా వేలం జరగడంతో ఈసారి అన్ని జట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆల్ టైమ్ హయ్యెస్ట్ ధరకు క్రీడాకారులు అమ్ముడుపోయారు. ఐపీఎఎల్ 2024 సీజన్ 17లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అలియాస్ ఆరెంజ్ ఆర్మీ..కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చేతులెత్తేసింది. టైటిల్ అవకాశాన్ని కోల్పోయింది. రన్నరప్‌గా నిలిచినా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఎందుకంటే ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్లను నమోదు చేసింది. ఈసారి ఎలాగైనా టైటిల్ దక్కించుకునేందుకు భారీ మార్పులు చేర్పులతో బరిలో దిగుతోంది. కెప్టెన్ పాట్ కమిన్స్, నితీష్ కుమార్ రెడ్డిలు కూడా జట్టులో చేరడంతో ఎస్ఆర్‌హెచ్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మరింత బలం చేకూరింది. ఎందుకంటే ఈ ఇద్దరూ గాయాల కారణంగా ఎప్పుడు జట్టులో చేరతారో అనే అనుమానం ఉండింది. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడిన నితీష్ కుమార్ రెడ్డి మధ్యలోనే తప్పుకున్నాడు. ఐపీఎల్ 2025లో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతాడని జట్టు యాజమాన్యం తొలుత ప్రకటించింది. అయితే అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్టు, బీసీసీఐ మెడికల్ టీమ్ క్లియరెన్స్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దాంతో ఐపీఎల్ 2025 ప్రారంభం నుంచే నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉంటాడు. గత సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డి 13 మ్యాచ్‌లు ఆడి 303 పరుగులు చేశాడు. 3 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్‌లో నితీష్ రెడ్డి కోసం కావ్య పాప ఆరు కోట్లు ఖర్చు పెట్టి రిటైన్ చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదటి మ్యాచ్ మార్చ్ 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఉంది. ఈసారి కూడా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్‌లపై భారీ అంచనాలున్నాయి. అటు బౌలింగ్‌లో మొహమ్మద్ షమి, ఆడమ్ జంపా రావడంతో మరింత పటిష్టమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11 అంచనా ట్రావిస్ హెడ్, అబిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్, మొహమ్మద్ షమి, ఆడం జంపా

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609